ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 28, ఏప్రిల్ 2025 16 పేజీలు




# నేడు ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, ఏప్రిల్ 27 - ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం అమలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా భూభారతి అవగాహన సదస్సులు నిర్వహించుటలో జిల్లా యంత్రాంగం, అధికారులు నిమగ్నమై ఉన్నందున

16వ పేజీలో...

మావోలు మకాం వేసిన కరిగుట్టలు



బిక్కు బిక్కు మంటు కాలం వెళ్లదీస్తున్న గిరిజనులు



# అంతమే.. అంతిమ పంతం

కర్రెగుట్టల్లో మావోల పరేషాన్

గుహల్లో ఉక్కిరిబిక్కిరి

గుహల్ని చేదిస్తున్న భద్రతా బలగాలు

ఆరురోజుల తర్వాత భద్రతా బలగాల కీలక అడుగు

బంకర్ గుర్తింపు

భద్రతా బలగాల రాకను గుర్తించి అక్కడి నుండి ఉడాయింపు

కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్

2 లో..

## చర్చలపై నో కామెంట్

శాంతి చర్చలపై చత్తీస్‌గఢ్ ప్రభుత్వం మోనం దాల్చింది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మావోయిస్టులతో ఎటువంటి చర్చలు జరపడానికి సుముఖంగా లేకపోడటంతో కేంద్ర ప్రభుత్వ బలగాలు దూకుడును

చర్ల : ( ప్రభాతవార్త ) : మావోయిస్టు అంతమే అమిత్ షా పంతం.. సానుకూల చర్చలపై మావోయిస్టులు ఇప్పటికే మూడు దఫాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతిపాదనలు పంపారు.కనీసం నెలరోజులైనా కాల్పుల విరమణ పాటించాలని మావోయిస్టు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి భూపేష్ చేసిన ప్రకటనపై చత్తీస్‌గఢ్ ప్ర ప్రభుత్వం మోనం ప్రకటించింది. ఇప్పటికే మావోయిస్టు స్వచ్ఛందంగా లొంగిపోవాలని లేదంటే ఏరివేత షూరు అంటు తమ సందేశాన్ని స్పష్టం చేసారు.

# హమాలీల పొట్ట కొడుతున్న బినామీలు..?

కష్టం ఒక్కరిది... సొమ్ము మరొకరిది ...

బతుకు తెరువు ఒకరిది అమ్ముకోవడం మరొకరది...

పందిళ్లపల్లి గుడ్ షెడ్‌లో పేట్రేగిపోతున్న బినామీల జోరు...

10 గూడ్స్ వ్యాగన్ లో పెంచాలంటూ స్థానిక హమాలీలు విజ్ఞప్తి....

పట్టించుకోని సంబంధిత అధికారులు...



16 లో..

చింతకాని, ప్రభాతవార్త

ఎండకు ఎండి వానకు తడిసి ఉదయం నుంచి సాయంత్రం వరకు రెక్కలను ముక్కలుగా చేసుకొన్న గాని కనీసం ఇల్లు గడిచే పరిస్థితి లేదని ..ఖమ్మం స్వంతం హమాలీలు పనికి రాకుండా వేరే ప్రవేట్ కూలీలను బినామీలుగా పెట్టుకొని తమ పనుల్ని అమ్ముకొని యమ దర్జాగా ఎక్కువ కూలి పొందుతు









## అంతమే అంతిమ పంతం

### (మొదటి పేజీ తరువాయి..)

ప్రదర్శిస్తున్నాయి. ఇప్పటికే మావోయిస్టులకు పట్టున్న ప్రాంతాలలో ఎఫ్ ఓ బి ( ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్) నిర్మాణాలను చురుగ్గా చేపట్టడంతోపాడు సెర్చ్ ఆపరేషన్ ను ఉధృతం చేసింది. దండకారణ్యంతోపాటు నేషనల్ పార్క్ ప్రాంతాలను చుట్టుముట్టి భారీ ఆపరేషన్ లు చేపడ్డటంతో అక్కడ మావోల మనుగడ కష్టతరం కావడంతో నెల రోజుల క్రితమే కర్రిగట్టలకు మాకాం మార్చారు. కర్రి గుట్టల్లో మావోల పెద్ద సంఖ్యలో ఉన్నారన్న కేంద్ర నిఘా వర్గాల సమాచారం ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి జల్లెడ పడుతున్నాయి భద్రతా బలగాలు నేటి వారంరోజులు గా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుంది. హెలికాప్టర్ల ద్వారా బిజిల్ రాకెట్ లాంఛర్లను వదులుతూ వారిని చెల్లాచెదురు చేస్తున్నారు. రోజుకు రెండు నుండి మూడు హెలీకాప్టర్లను ఉపయోగిస్తుడంతోపాటు మారోవైపు డ్రోన్ల ద్వారా మావోల కదలికలను పసిగట్టి ఆదిశగా ఆపరేషన్ చేపడుతున్నారు. ఈ క్రమంలో ముగ్గరు మావోయిస్టులు మృతిచెందారని బస్తర్ రేంజి ఐజి సుందర్ రాజ్ వెల్లడించిన విషయం తెలిసిందే..

**కరిగుట్టల్లో మావోల పరేషాన్**

కర్రిగట్టల్లో వారంరోజులుగా జరుగుతున్న సెర్చ్ ఆపరేషన్ తో మావోల పరేషాన్ లో పడ్డారు. పగలు రాత్రి అనే తేడా లేకుండా జరుగుతున్న కూబింగ్ తో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ముందుగానే ఓ పథకం ప్రకారం అక్కడి గుహల్లో తలదాచుకొని తమకు కావాల్సిన నిత్యవసర వస్తువులను సమకుర్చుకున్న వాటిని వినియోగించుకునేందుకు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తుంది. 44 డిగ్రీల ఉష్ణోగ్రతలో ( బ్లాక్ హిల్స్ ) నల్లని బండరాయి గల గుట్టల్లో దిన దిన గండంగా కాలం వెళ్లదీస్తున్నారు. ఆహర పదార్థాలు వండుకుంటే భద్రతా బలగాల పసిగడతాయని వండుకు తినలేని పరిస్థితి కనీసం గ్రామస్తుల ద్వారా ఆహారం తెప్పించు కుందామన్నా భద్రతా బలగాలు వారిని ఇళ్లకే పరిమితం చేసారు. సెర్చ్ ఆపరేషన్ కొనసాగినన్ని రోజులు గ్రామస్తులు ఎవరూ అడవిలోకి వెళ్లవద్దని హుకు. జారీచెయ్యడంతో వారి పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. బీమారం పాడు చిన ఉట్లపల్లి పెద ఉట్లపల్లి కాస్తూర్ పాడు మజ్జురు కొత్తపల్లి పూజారికాంకేర్ ప్రజల ఇబ్బందులు వర్ణణాతీతంగా ఉన్నాయి. వారంరోజులుగా ఆకాశంలో హెలికాప్టర్ సౌండ్ అడవిలో భద్రతా బలగాల బూట్ల చప్పళ్లు తప్ప తమకేమి తెలియడంలేదని బాహ్య ప్రపంచంతో సంబందాలు తెగిపొయాయని పాత్రికేయులకు తమ గోడు వెళ్లబోసుకున్నారు.


**గుహల్ని చేదిస్తున్న భద్రతా బలగాలు**

కర్రిగుట్టలను తమ భద్రతా వలయంలోకి తీసుకున్న బలగాలు సెర్చ్ ఆపరేషన్ పెద్ద సవాల్ గా మారింది నిప్పులు చిమ్మె ఎండలో సుమారు ఎనిమిది వందల అడుగుల దూరం నిటారుగా ఉన్న గుట్టలకు ఎక్కడం జవాన్లకు పెను భారంగా మారింది. ఐదురోజుల పాటు సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలలో 50 మందికి పైగా జవాన్లకు ఎండవేడిమికి వడదెబ్బ తగిలి కుప్పకూలినట్లు తెలిసింది. వీరి హెలికాప్టర్ ద్వారా బీజాపూర్ హాస్పటల్ తరలించి వైద్య చికిత్సలు అందించినట్లు సమాచారం మరికొంత మంది అంబులెన్స్ భద్రాచలం ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్సలు అందించినట్లు తెలిసింది.

మావోలు అమర్చిన బాంబు స్క్వాడ్ డాగ్ స్క్వాడ్ బృందాల ద్వారా మందుపాతరలను గుర్తించి వెలికితీస్తూ మందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో శనివారం రాత్రి మావోల దాగిఉన్న భారీ గుహను గుర్తించాయి. అయితే భద్రతా బలగాల రాకను గమనించిన మావోలు అక్కడ నుండి మకాం మార్చినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. కర్రిగుట్టల్లో ఎటువంటి గుహలు చాలా ఉన్నాయని అక్కడ గతంలో నివాసం ఉన్న ఆదివాసీలు ప్రభాతవార్తకు తెలిపారు.

**కూబింగ్ నిరంతర పక్రియ..**

కర్రిగుట్టల్లో మావోల జాడ కనిపెట్టి వారిపై పైచేయి సాదించే వరకు కూబింగ్ నిరంతరం కొనసాగుతుందని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించినట్లు విశ్వసనీయ సమాచారం.



## బండ్ల భాస్కర్ జీవితం కార్మిక లోకానికే అంకితం

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 27 – ప్రభాతవార్త:**

బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ ఆల్ వెల్ఫేర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బండ్ల భాస్కర్ నాలుగో వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో లగడపాటి రమేష్‌చంద్ పాల్గొని ప్రసంగిస్తూ... గణేష్ టెంపుల్ అడ్డా లో భవన నిర్మాణ కార్మికులకు ఏ కష్టం వచ్చినా ఆదుకున్న వ్యక్తి బండ్ల భాస్కర్ అని కార్మిక నేతగా విశేష సేవలు అందించిన బండ్ల భాస్కర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అన్ని కార్మిక సంఘాల ప్రతినిధులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులతో పాటు కార్మిక సంఘాల నేతలు గాజుల రామచందర్, గోవింద చారి, బండ్ల కృష్ణ, చందర్ చంద్రగిరి శ్రీనివాస్ గోపాల్, నరసింహారావు, రమణ, హాఫీజ్, రజల్మియా పెద్ద ఎత్తున కార్మిక సంఘం నేతల పాల్గొన్నారు.

## దాడులతో భారతీయుల ఆత్మస్థైర్యం దెబ్బతీయలేరు

**రుద్రంపూర్, ఏప్రిల్ 27 – ప్రభాతవార్త:**



జమ్మూకాశ్మీర్ పెహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ జమ్మూకాశ్మీర్ పెహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల నిరసన ర్యాలీని చుంచుపల్లి మండలం రుద్రంపూర్ సెయింట్ పీటర్ చర్చ్, పాస్టర్ బ్రదర్ అనిల్ కుమార్, సెక్రెటరీ రవి రత్నరాజు, ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన ర్యాలీని నిర్వహించారు. ఉగ్రవాదూల దాడిలో అన్యాయంగా పర్యాటకులను కాల్చి చంపారని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇటువంటి దాడులు చాలా బాధాకరమని అన్నారు. ఈ ర్యాలీలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, అజారయ్య , చాప్లిన్నాటి, ఆనంద్, సుశీల, హెబిసిబా, లావణ్యఅనిల్ కుమార్, జెపి సైమన్, మాధవి, మంద నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ఎల్కతుర్తి సభకు జన సమీకరణలో

# విఫలమైన మాజీ ఎమ్మెల్యే

**-మానుకోట నుండి అంతంత మాత్రంగా వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు**
**-నియంతలా వ్యవహరిస్తున్నారంటున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు**
**-నేతల వర్గపోరుతో కార్యకర్తల్లో అసహనం**
**-పార్టీని బ్రష్టుపట్టిస్తున్నారంటూ ఆరోపణలు**



**మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ పార్టీ 24సంవత్సరాలు పూర్తిచేసుకొని 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఒకవైపు పార్టీ వేడుకలు జరుపుకుంటుంటే మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీలో మాత్రం అంతర్గత కుమ్ములాటలతో పార్టీని పూర్తిగా బ్రష్టుపట్టిస్తున్నారని సొంతపార్టీకి చెందిన వారే బహిరంగంగా ఆరోపణలు చేయడం గమనార్హం. వివరాల్లోకి వెళితె ఎల్కతుర్తి సభకు మానుకోట నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ శ్రేణులను తరలించడంలో మాజీ శాసనసభ్యులు పూర్తి విఫలమయ్యారని చెప్పడానికి ఖాళీ బస్సులే నిదర్శనం. నియోజకవర్గం నుండి ఏర్పాటు చేసిన వాహనాల్లో సగానికి లోపే కార్యకర్తలు వెళ్లారు. బిఆర్ఎస్ నాయకుల వర్గపోరుతో మహబూబాబాద్‌లో పార్టీ మనుగడ ప్రశ్నార్ధకంగా మరే ప్రమాధం ఉందని పార్టీకి చెందిన కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మానుకోట మాజీ ఎమ్మెల్యే నియంతలా వ్యవహరించడంతోనే పార్టీలో అంతర్గత కలహాలు ఏర్పాడ్డాయని పార్టీ నాయకులే విమర్శిస్తున్నారు. ప్రక్కనే ఉన్న డోర్నకల్ నియోజకవర్గం నుండి వేలాదిమంది ప్రజలను, పార్టీ కార్యకర్తలను తరలించడంలో ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే కీలకపాత్ర పోషిస్తే ఇక్కడ అందుకు భిన్నంగా సగంమంది ప్రజలు కూడా వెళ్లలేదు. ఉద్యమ సమయంలో మహబూబాబాద్ నుండి కీలక పోత్ర పోషించిన నాయకులను సైతం పక్కకు పెట్టడంతో పార్టీలో తీవ్ర చర్చనీయాంశమైంది. పార్టీ కోసం ఆహోర్నిశలు కృషిచేసి రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలిపించి పార్టీని పటిష్టపరిస్తే ప్రస్తుతం తమను పట్టించుకోవడంలేదని పార్టీ మారి కొత్తగా వచ్చిన వారికే ప్రాధాన్యం ఇస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. బిఆర్ఎస్ సభకు తరలించడానికి ఒక్కోవార్డుకు సుమారుగా రూ.10వేలు ఇవ్వడంతో పాటు వాహన ఏర్పాట్లు చేసి ప్రజలను తరలిస్తున్నారట. నియోజకవర్గానికి అరకోటికి పైగా నిధులు సమకూర్చినట్టుగా విశ్వసనీయ సమాచారం.

**-సొంతపార్టీ వారినే మరో వర్గమని చెప్పి పక్కకు పెట్టిన వైనం:**

సొంతపార్టీలోనే మరో వర్గానికి చెందిన మాజీ వార్డు కౌన్సిలర్‌లను కనీసం పట్టించుకోకుండా పూర్తిగా విస్మరించారని సదరు మాజీ వార్డు కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు. అయినా వారు పార్టీపై అభిమానంతో మాజీ వార్డు కౌన్సిలర్లు తమ వార్డులోని కార్యకర్తలను సభకు తరలించడంలో సక్సెస్ అయ్యారని పార్టీకి చెందిన పలువురు చర్చించుకుంటున్నారు. ఇలాగే వ్యవహరిస్తే రానున్న రోజుల్లో మానుకోట బిఆర్ఎస్ పార్టీకి మనుగడ లేకుండా పోతుందని సొంతపార్టీకి చెందిన నేతలే బహిరంగంగా చెబుతున్నారు. నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేయడంలో జిల్లాలో పార్టీ పూర్తిగా విఫలమైంది. మాజీ ఎమ్మెల్యే స్థానికంగా ఉండకపోవడంతో కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## ఆపరేషన్ కగార్ పేరుతో కొనసాగుతున్న నరమేధాన్ని వెంటనే ఆపాలి

**నర్సంపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

ఛత్తీస్గడ్ తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో కర్రెగుట్ట ప్రాంతంలో గత నాలుగు ఐదు రోజులుగా యుద్దక్షేత్రాన్ని తలపిస్తున్న కగార్ పేరుతో కొనసాగుతున్న నరమేదాన్ని వెంటనే ఆపాలని సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ పార్టీ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్, డివిజన్ నాయకులు జక్కుల తిరుపతి, వెంకటస్వామిలు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా అంబేద్కర్ విగ్రహం వద్దన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ మావోయిస్టు పార్టీ ఇటీవల కాలంలో శాంతి చర్యలకు తాము సిద్దమని పదే పదే ప్రకటిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందుకు అంగీకరించకుండా మొండిగా వ్యవహరిస్తున్నాయని, ఈ ప్రాంతంలో గతంలో లేని విధంగా ఆదివాసీ సమాజంపై నరమేదాన్ని కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు గొర్రె ప్రదీప్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భోగి సారంగపాణి, భీమగాని మల్లయ్య, సాంబయ్య, పివైఎల్ళ జిల్లా నాయకులు కానుగుల రంజిత్, పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువేరు పూలక్క, జిల్లా నాయకులు సంధ్య, సౌందర్య, ఐఎఫ్టియు డివిజన్ నాయకులు అశోక్, సుమన్‌బాబు, శివకుమార్, స్వామి, కొలిపాక సుధాకర్, చిరంజీవి తదతరులు పాల్గొన్నారు.

# టెన్షన్ వద్దు పెన్షన్ కావాలి




**ఏ ఐ ఎన్ పి ఎస్ ఈ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి మాచన రఘునందన్**

**నల్గొండ ఏప్రిల్ 27 ప్రభాతవార్త** ఉద్యోగం తో పాటు సామాజిక బాధ్యత పట్ల సైతం కమిట్మెంట్ ఉన్న వ్యక్తి మాచన రఘునందన్ ఈ ఏడాది నల్గొండ పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ గా..విధులు చేపట్టిన ఈ అధికారి.. ఉద్యోగం చేస్తూనే.. ఉద్యోగుల సమస్యల పై జాతీయ స్థాయిలో గళం విప్పు తున్నారు. ఉద్యోగుల కు సంబంధించిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం రద్దు కోసం దేశ రాజధాని లో జాతీయ సమావేశాల్లో హిందీ , ఇంగ్లీష్ లో అనర్గళంగా మాట్లాడిగల మాచన రఘునందన్ కు జాతీయ స్థాయిలో భాద్యత దక్కింది. న్యూ పెన్షన్ స్కీమ్ రద్దు కోసం..కదం తొక్కుతున్న ఆల్ ఇండియా న్యూ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏ ఐ ఎన్ పి ఎస్ ఈ ఎఫ్) మాచన రఘునందన్ ను జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించింది...ఈ సందర్భంగా "మాచన" వార్త కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూ..లో.. భాగస్వామ్య పింఛను పథకం, ఉద్యోగుల పాలిట ఓ టెన్షన్ స్కీమ్ అన్నారు..ఉద్యోగులు సి పి ఎస్ ను ఎందుకు వద్దు అను కుంటున్నారో..ఆయన మాటల్లోనే.. సీ పీ ఎస్ అని క్లుప్తంగా పిలుకుచుకున్నా.. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ అని అర్థం అయ్యేలా చెప్పినా , భాగస్వామ్య పింఛను పథకం ను, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అమలు చేస్తున్నది మాత్రం సెప్టెంబర్ 1 2004 నుంచి. పంద్రాగస్టు, అక్టోబరు 2 వ తేదీ వీటిని అందరూ గుర్తు పెట్టుకుంటారు.ఆయా రోజుల విశిష్టత అది. అలాగే .. సెప్టెంబర్ 1,కూడా ఉద్యోగులను మరవ వ్వకుండా చేసింది. తమకు ఇక ప్రభుత్వ పెన్షన్ యోగం పోయిందన్న వ్యధ మిగిల్చింది.అయ్యా..మా మొర దయ చేసి ఆలకించరా.?! మేము సి పి ఎస్ వల్ల ఆర్థిక అన్యాయానికి గురవుతున్నా౦. వినండి అని ఖైరతాబాద్ లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ లో ఓ మేధో మథనం వంటి సమావేశాన్ని నిర్వహించాము. మా.. భాధ, వ్యధ ను అర్థం చేసుకోండి సార్ అంటూ వినమ్రంగా విన్న వించడం జరిగింది. సీ పీ ఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల జీవితాల్లో ఆనందం నింపండి ప్రభో.. అంటూ వేడుకున్నాం. అన్నీ తెలిసిన అంతర్యామి కి తెలియని విషయం ఒకటి ఉంటుందా..సీ పీ ఎస్ కోసం ఉద్యోగం తో పాటు ఉద్యమం చేసి, చేసి ఇక అంతిమంగా సామాజిక మాధ్యమం ద్వారా విన్నపాలను..కేంద్ర, రాష్ట్ర పాలకులకు సోషల్ మీడియా సాయం తో..సాధ్యమైనన్ని ట్వీట్లు ఉద్యమ స్ఫూర్తి తో పెట్టడం ద్వారా మరో మారు పాలకులకు "సీ పీ ఎస్ రద్ద్ కరో" అని నినాదం చేరేలా ప్రయత్నం చేస్తున్నా౦. పాత పెన్షన్ పద్దతి పునరుద్ధరణ అనేది ప్రతీ ఉద్యోగి హృదయ ఘోష. భాగస్వామ్య పింఛను పథకం , న్యూ పెన్షన్ స్కీమ్ రద్దు కోసం మే నెల లో ఉత్తర ప్రదేశ్ వారణాసి లో జాతీయ స్థాయి సమావేశం నిర్వహించి,ఆ తదుపరి కొత్త డిల్లి లో ప్రధాని తో సమావేశం జరగనుంది

# నేరాలు-దారుణాలు

## సింగరేణి కార్మికుని ఇంట్లో షార్ట్ సర్క్యూట్..

### - 5 లక్షల ఆస్థి నష్టం..

**ఇల్లందుటౌన్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**



ఇల్లందు మండలం 21 పిట్ సమీపంలోని దొంగ చింతల గ్రామంలో సింగరేణి కార్మికుడు అజ్మీర కిషోర్ ఇంట్లో ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. ఇంట్లోని వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. ఏసీ వల్లనే విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగినట్లు, దగ్ధమైన ఆస్థి విలువ సుమారుగా రూ. 5 లక్షలు ఉంటుందని అజ్మీర కిషోర్ తెలిపారు.

# తెలంగాణకు బిఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష పార్టీ కార్యకర్తలు నిరుత్సాహ పడొద్దు

**ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి**
**పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది**
**రానున్న అసెంబ్లీ ఎన్నికలలో**
**బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం**
**జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష అని, పార్టీ అధికారంలో లేనంత మాత్రాన కార్యకర్తలు నిరుత్సాహ పడొద్దని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం పార్టీ రజతోత్సవ సందర్భంగా మండలంలోని కొండ భీమనపల్లి గ్రామంలో ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించి, నియోజకవర్గ ప్రజలకు రజతోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రతి కార్యకర్త సైనికుడిలా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ ఎల్లవేళలా కార్యకర్తలకు అండగా ఉంటుందని, నిరుత్సాహానికి గురి కావొద్దని తెలిపారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు బిఆర్ఎస్ ఎంతో కృషి చేసిందని చెప్పారు. బిఆర్ఎస్ హాయంలో దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి ఎన్నో కోట్ల రూపాయలను తీసుకువచ్చి అభివృద్ధి పనులను చేపట్టిందన్నారు. తెలంగాణ సాధనే ధ్యేయంగా ఏర్పడిన టిఆర్ఎస్ అనంతరం బిఆర్ఎస్ గా అవతరించిందన్నారు. 15 నెలలలోనే కాంగ్రెస్ ప్రభుత్వ నిజస్వరూపం, కుట్రలు బయట పడ్డాయి అన్నారు. మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ ప్రజలు కోటి కళ్ళతో ఎదురుచూస్తున్నారని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రవీంద్ర కుమార్ స్పష్టం చేశారు. రజోత్సవ సభకు పార్టీ శ్రేణులు, యువత పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన పినతండ్రిపై పోక్సో కేసు నమోదు

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 27 – ప్రభాతవార్త:**

మైనర్ బాలికపై పెంపుడు తండ్రి అసభ్యంగా ప్రవర్తించిన సంఘటనపై ఆదివారం లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం... శ్రీనగర్ సెకండ్ లైన్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఓ మహిళ తన భర్త చనిపోవడంతో మరో వ్యక్తిని రెండవ వివాహం చేసుకుంది. అయితే తన మొదటి భర్తతో కలిగిన సంతానమైన 13 ఏళ్ల బాలికను హాస్టల్‌లో ఉంచి చదివిస్తోంది. వేసవి సెలవులు కావడంతో సదరు మైనర్ బాలిక ఇంటికొచ్చింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో సదరు పెంపుడు తండ్రి మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో సదరు మైనర్ బాలిక అక్కడి నుంచి తప్పించుకొని తమ బంధువుల ఇంటికి వెళ్లి తన తల్లికి సమాచారం అందించింది. దీంతో సదరు బాలిక తల్లి స్పందించి ఈ విషయాన్ని తన కూతురుతో కలిసి లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. పోలీసులు విచారించి పెంపుడు తండ్రిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి తెలిపారు.

# వచ్చేది టిఆర్ఎస్ ప్రభుత్వమే

**మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్**



**కట్టంగూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రానున్నది టిఆర్ఎస్ ప్రభుత్వమే నని కట్టంగూరు మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. ఆదివారం నకిరేకల్ నియోజకవర్గం లోని కట్టంగూర్ మండలం నుంచి వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే టిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ వేడుకలకు వెళ్లే వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభిం చారు. అనంతరం బలరామ్ మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. హామీలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీకి అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేదని బలరామ్ విమర్శిం చారు. కట్టంగూర్ మండలం నుంచి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో భారీగా టీఆర్ఎస్ తరలివెళ్లయన్నారు. వరంగల్ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చా రన్నారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో టిఆర్ఎస్ జండాలను పార్టీ శ్రేణులు ఆవిష్కరించారు. అనంతరం బస్సులలో బయలు దేరి వరంగల్ సభకు వెళ్లారు. ఆయా కార్యక్రమాల్లో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాల నరసింహ గౌడ్, దాసరి సంజయ్, నోముల వెంకటేశ్వర్లు, వడ్డే ఏసీ సైదిరెడ్డి,మంగదుడ్ల వెంకన్న,గుండగోని రాములు,చౌగోని జనార్ధన్ గౌడ్, అంతటి శ్రీను,రెడ్డిపల్లి మనోహర్, రాచకొండ యాదయ్య గౌడ్, వల్లపు రమేష్ యాదవ్, పోగుల సాయికుమార్ లతో పాటు ఆ గ్రామాల మాజీ సర్పంచు లు, మాజీ ఎంపీటీసీలు, టిఆర్ఎస్ శ్రేణులు తదితరులు తరలి వెళ్లారు.

# ఖమ్మం మార్కెట్ చైర్మన్‌కు పితృ వియోగం

### - పలువురు పరామర్శ

**రఘునాధపాలెం ఏప్రిల్ 27 ప్రభాతవార్త:**

రఘునాధపాలెం మండలం వి వెంకటాయపాలెం గ్రామానికి చెందిన ఖమ్మం మార్కెట్ చైర్మన్ ఎడగర్ల హనుమంతరావు కి పి త్రువియోగం కలిగింది. హనుమంతరావు తండ్రి ఎర్రగర్ల పిచ్చయ్య (85) మృతి చెందారు. పలువురు పరామర్శ .. ఖమ్మం మార్కెట్ చైర్మన్ ఎడగర్ల హనుమంతరావు తండ్రి పిచ్చయ్య మృతి పట్ల పరువు కాంగ్రెస్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. 24 డివిజన్ కార్పొరేటర్, కాంగ్రెస్ నాయకులు కమర్త్యపు మురళి, మేకల మల్లిబాబు అతను స్నేహితులు,వేంకట్, పేంటు, రియాజ్, శేఖర్, నాగేశ్వరరావు, సత్యనారాయణ పలువురు పరామర్శించారు.



# వరంగల్ సభకు వెళ్లిన ప్రసన్నరాజ్ వర్గం సభ్యులు

**కట్టంగూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగిన టిఆర్ఎస్ రజితోత్సవ సభకు మండలంలోని టీఆర్ఎస్ కు చెందిన డాక్టర్ నల్లగాటి ప్రసన్నరాజ్ వర్గం నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. సభకు వెళ్ళిన వారిలో టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఊట్కూరి ఏడు కొండలు, కట్టంగూరు మాజీ పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు యాదవ్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, పందెన పల్లి మాజీ సర్పంచ్ ముప్పిడి యాదయ్య, చిట్యాల రాజిరెడ్డి లతోపాటు పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## గిరిజనుల సాంస్కృతి సాంప్రదాయాలు ప్రాచుర్యంలోకి తేవడం అభినందనీయం

**-జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీవో చొరవ భేష్**

**- గుల్లకారి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సుస్మిత కనేరి**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



కొండ కోనల్లో నివసించే ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు, ఆహార వ్యవహారాలు మరియు గిరిజన హస్తకళలను ప్రాచుర్యంలోకి తేవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటీడీఏ పిఓ బి.రాహుల్ లను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు గుల్లకారి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సుస్మిత కనేరి అన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా భద్రాచలంలోని ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్న ట్రైబల్ మ్యూజియంను సందర్శించి మ్యూజియంలో పొందుపరిచిన గిరిజన సాంప్రదాయబద్ధమైన కళాఖండాలను, పెయింటింగ్ చిత్రాలను, పాతకాలపు వస్తువులను, గిరిజన కళాకారులు రూపొందిస్తున్న సాంప్రదాయ హస్త కళాకృతులు తయారీని మరియు తయారుచేసిన బొమ్మలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అధికంగా నివసించే ఆదివాసి గిరిజనుల ఆహార వ్యవహారాలు, కట్టుబాట్లు, సంస్కృతి సాంప్రదాయాలు, గిరిజన కళాకారుల నైపుణ్యాభివృద్ధి, వారు తయారుచేసిన కళాకృతులకు మార్కెట్ లింకేజీ, ఉత్పత్తి బ్రాండింగ్, గిరిజన సంపదను ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందేలా చేయడానికి కలెక్టర్, పిఓ ప్రణాళిక బద్ధంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉండటంతో తప్పనిసరిగా ట్రైబల్ మ్యూజియం అభివృద్ధి మరియు గిరిజన హస్తకళల అభివృద్ధితో పాటు సాంప్రదాయం బద్ధమైన ఆదివాసి వంటకాలను త్వరలో మార్గదర్శకాలు రూపొందించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని, పాత తరం ఆదివాసి గిరిజనుల కళాఖండాలను మ్యూజియంలో ఏర్పాటు చేసిన తీరు చాలా అమోఘంగా ఉందని తప్పనిసరిగా మ్యూజియం అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ,ఏపిఎం వెంకయ్య, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.






## పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

**-వేసవి సమయంలో గోదావరి వద్దకు ఈతకు వెళ్లకుండా జాగ్రత్త పడాలి**

**-పట్టణ సీఐ ఎం.నాగరాజు**



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

పిల్లల భవిష్యత్తు కోసం జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, ఎప్పటికప్పుడు పిల్లల నడవడికపై దృష్టి సారించాలని పట్టణ సీఐ ఎం.నాగరాజు పేర్కొన్నారు. వేసవి సెలవుల దృష్ట్యా ఆటవిడుపులో భాగంగా పిల్లలు ఇంటి నుంచి బయటకు వెళ్తుంటారని, స్నేహితులతో కలిసి గోదావరి వద్దకు ఈత కోసం వెళ్తుంటారని, తల్లిదండ్రులు దృష్టి పెడితే నివారించగలగవచ్చునని తెలిపారు. తల్లిదండ్రులు వివిధ పనులతో పిల్లలపై దృష్టి పెట్టకపోవడం మూలంగా ఇదే అదునుగా భావించిన పిల్లలు ఆహ్లాదం కోసం ఆరు బయటకు వెళ్ళడం, స్నేహితులతో కలిసి గోదావరి వద్దకు వెళ్లడం వంటివి ప్రారంభం అవుతాయని అన్నారు. దీంతో వేసవి తాపం కారణంగా వడదెబ్బకు గురికావడం, గోదావరిలో లోతు అంచనా లేకుండా గోదావరిలోకి వెళ్లి మునిగిపోయి మృత్యువాత పడడం వంటివి ఇటీవల సామాజిక మాధ్యమాల్లో, వివిధ దినపత్రికల్లో చూస్తున్నామని గుర్తు చేశారు. కావున పోలీసుల సూచనలు గమనించి తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ వహించి చేతులారా కనిపెంచిన పిల్లలను దగ్గర ఇండ్లలోనే ఉంచుకోవడం మంచిదని సూచించారు.

## పార్టీయే ప్రాణంగా జీవించిన మడెం లక్ష్మి

**-నిజాయితీ, నిబద్ధత గల ప్రజా ప్రతినిధి**

**సిపిఎం మాజీ వార్డ్ మెంబర్**

**-సంతాప సభలో కొనియాడిన వక్తలు**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



పార్టీ పట్ల అచంచలమైన విశ్వాసంతో పార్టీయే ప్రాణంగా పనిచేసిన ధన్యజీవి కామ్రేడ్ మడెం లక్ష్మి అని, గ్రామపంచాయతీ పాలకమండలిలో నిజాయితీ,నిబద్ధత గల వార్డు మెంబర్ గా ప్రజాప్రతినిధి బాధ్యతలు నిర్వర్తించిన కామ్రేడ్ లక్ష్మి మృతి పార్టీకి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబులు అన్నారు. ఆదివారం కామ్రేడ్ మడెం లక్ష్మి సంతాప సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ముందుగా చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కామ్రేడ్ మడెం లక్ష్మి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారని అన్నారు. అమరవీరులు కుంజ బుజ్జి,సున్నం రాజయ్య, ఆవుల నాగమయ్య, పాయం సీతమ్మల బాటలోనే కడవరకు సాగుతానని అనేక సందర్భాల్లో ఆమె తెలిపిందని, సిపిఎం వార్డ్ మెంబర్గా 13వ వార్డు అభివృద్ధిలో ఎనలేని కృషి చేశారని గ్రామపంచాయతీ పాలకమండలి సమావేశాల సందర్భంగా ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారని అన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ తన స్వగ్రామంలో పల్లూరు లో ఉంటూ గత మూడు రోజుల క్రితం భద్రాచలం వచ్చి వడ దెబ్బతో మృతి చెందిందని, ఇంటిలో ఎవరూ లేకపోవడంతో రెండు రోజుల తర్వాత తన ఇంటి నుండి దుర్వాసన రావడంతో చుట్టుపక్కల వారు పార్టీ నాయకత్వానికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన వెళ్లి పోలీసులకు సమాచారం ఇచ్చి ఆమె మృతదేహాన్ని స్వగ్రామం కు తరలించడం జరిగిందని పేర్కొన్నారు. తుది శ్వాస వరకు నీతి, నిజాయితీగా నమ్ముకున్న సిద్ధాంతం కోసం పనిచేసిన లక్ష్మీ స్ఫూర్తితో పార్టీ కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సంతాప సభలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకట రామారావు, సీనియర్ నాయకులు బీబీజీ తిలక్, ఎన్ వి ఎస్ నారాయణ,పట్టణ కమిటీ సభ్యులు యు జ్యోతి, కుంజ శ్రీనివాస్, డి రాఘవయ్య, కోరాడ శ్రీనివాస్, కొలగాని రమేష్, కనక శ్రీ, కాపుల దుర్గారావు, సత్యవతి, సీత తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ ఫ్రీ ఫుట్బాల్ కోచింగ్ క్యాంప్‌ను ప్రారంభం

**-ప్రారంభించిన సీఐ ఎం.నాగరాజు**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో భద్రాచలం ఫుట్బాల్ క్లబ్ ఆధ్వర్యంలో సమ్మర్ ఫ్రీ ఫుట్బాల్ కోచింగ్ క్యాంపును ఆదివారం పట్టణ సీఐ ఎం.నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. క్రీడలు దేహదారుఢ్యానికి దోహదపడతాయని, వేసవి తాపం దృష్ట్యా, ఉదయం, సాయంత్రం క్రీడల్లో పాల్గొని మెరుగైన క్రీడాకారులుగా నిష్ణాతులు అవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫుట్బాల్ క్లబ్ సీనియర్ ప్లేయర్ చలపతి, చందు, రవి, మీరా, మన్మధ, నాగార్జున, హరీష్, అశోక్, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

**సారపాక, ప్రభాతవార్త :**



బూర్గం పాడు మండలం సారపాక శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఆలయంలో అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్య క్రమం నిర్వహించారు. ఉదయం నుండి స్వామివారికి అభిషేకము, వస్త్రాలంకరణ, అష్టోత్రము , ఆకుపూజ హనుమాన్ చాలీసా వంటి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ... ఆంజనేయ స్వామి ఎంతో శక్తివంతుడని,కోరిన కోర్కెలు తీర్చే ఇష్టదైవమని ఆయనకు తమలపాకు దండ, సింధూరం సమర్పించిన ఎలాంటి కష్టాలు దరిచేరవుఅని భక్తుల విశ్వాసం. అలాంటి స్వామి సేవలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు . ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయం అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కేంద్రంగా నిలుస్తుందని ,ఈ ఆలయ కేంద్రం ద్వారా అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గత రెండు నెలల నుండి ఆలయ పునర్నిర్మాణం జరుగుతున్నది ఆలయ పునర్నిర్మాణం కోసం సుమారుగా కోటి 50 లక్షలు రూపాయలు అవుతుందని అంచనా చేశారు. కావున భక్తులందరూ ఆలయ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు తమ సహాయ సహకారాలు ధన రూపంలో కానీ,వస్తు రూపంలో కానీ అందించి ఆలయపునఃనిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు ,మహిళా భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువత చెడుమార్గాల్లోకి వెళ్ళకుండా క్రీడలు దోహదం

**-ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



యువత చెడు మార్గా ల్లోకి వెళ్ళకుండా క్రీడలు దోహదపడతాయని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అన్నా రు. దుమ్ముగూడెం మం డలం ములకపాడులోని క్రీడా మైదానంలో చేపట్టినటువంటి చరణ్ మెమోరియల్ డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఫైనల్ మ్యాచ్కు చేరింది. ఈ మ్యాచ్కు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతిని చరణ్ లెవెల్ కైవసం చేసుకోగా, ద్వితీయ బహుమతిని యువ లెవెన్, తృతీయ బహుమతిని ఆనంద్ లెవెన్ జట్టు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.తెల్లం మాట్లాడుతూ .. యువత క్రీడల్లో రాణించి మంచి స్థాయిని చేరుకోవడంలో నా వంతు సహకారం ఉంటుందని, క్రీడలు నిర్వహించడానికి వ్యయా, ప్రయాసలు ఓడి నిర్వహించిన టోర్నమెంట్ కమిటీని అభినందిస్తున్నానని అన్నారు. ఇటీవల మంగువాయిబాడువా గ్రామానికి చెందిన కల్లూరి చరణ్ అనే క్రికెట్ క్రీడాకారుడు అకాల మృతి చెందాడని, అతని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. చరణ్ పిల్లలకు విద్య చరణ్ కుటుంబానికి మొదటి ఫేసులో ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లంక అబ్బులు, అన్నం సత్యాలు, మట్ట శివాజీ, శ్రీను తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సిపిఎం సానుభూతిపరులు భీమపాక పెంటమ్మ మృతి

**-సంతాపం తెలిపిన సిపిఎం సంతాపం**

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :**



సిపిఎం సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ భీమపాక రాములు సతీమణి భీమపాక పెంటమ్మ వయోభారంతో ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా ఆమె భౌతికకాయాన్ని సిపిఎం పట్టణ నాయకులు సందర్శించి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. కుటుంసభ్యులను పరామర్శించి తమ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు,కార్యదర్శి వర్గ సభ్యులు వై .వెంకట రామారావు, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ళ లీలావతి, జీవనజ్యోతి, కుంజా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 27 – ప్రభాతవార్త:**

చలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు కొత్తగూడెం నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రదర్శనగా బయలుదేరారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, రెండు పట్టణాలలోని గులాబీ శ్రేణులు ఆ ప్రాంతాల్లోని గులాబీ జెండాలతో ప్రదర్శనగా వనమా గృహానికి చేరుకున్నారు. డప్పు వాయిద్యాలతో వందలాదిమంది కళాకారులతో వనమా గృహం నుండి ర్యాలీగా బయలుదేరారు. నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు శ్రేణులంతా వనమా రాఘవ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నడిచాయి. ఇల్లందు క్రాస్రోడ్ వద్ద పెద్ద ఎత్తున బిఆర్ఎస్ సమూహంతో వనమా గులాబీ జెండా ఆవిష్కరించారు. ఇల్లందు క్రాస్ రోడ్ దగ్గర పెద్ద ఎత్తున గులాబీ జెండాలతో తోరణాలతో ఎంతో సుందరంగా తీర్చిదిద్దారు. బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం అవడంలో కొత్తగూడెం నియోజకవర్గ నుంచి వనమా రాఘవ క్రియాశీలక పాత్ర పోషించారు.




## ఉగ్రదాడి పాశవిక, పైశాచిక దాడి

**– ఈఎన్‌టీ వైద్యులు బీఎస్ రావు**

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 27 – ప్రభాతవార్త:**

జమ్మూకాశ్మీర్ పెహల్గామ్ యాత్రికులపై ఉగ్రవాదులు జరిగిన పాశవిక, పైశాచిక దాడి, మారణహోమం అమానవీయమని, ఈ దాడిని ఖండిస్తున్నామని ఈఎన్‌టీ స్పెషలిస్టు డాక్టర్ బీఎస్ రావు అన్నారు. ఉగ్రదాడిలో మృతి చెందినవారికి నివాళులర్పించారు. ఉగ్రవాదులు దేశపౌరులపై కాల్పులు జరిపి హత్య చేయడం అనాగరిక చర్యని ఈ దాడిని యావత్ భారత పౌరసమాజం ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఉగ్రవాదులు కేవలం హిందువులని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపడం దేశంలో మతసామరస్యాన్ని దెబ్బతీసేందుకేనని స్పష్టమవుతోందని, ఇది ముమ్మాటికీ పిరికిపంద ఛర్యేనని స్పష్టం చేశారు. హిందూ, ముస్లింల మధ్య చిచ్చు రేపి దేశ సమైక్యతను దెబ్బతీసేందుకు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఇలాంటి దుచర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దేశంలో కొందరు హిందూ వంతో న్మాదాన్ని రెచ్చగొడుతూ పబ్బం గడుపుకుంటుంటే ఉగ్రవాదులు దాన్ని ఆసరాగా చేసుకొని మత చిచ్చు పెడుతున్నారన్నారు.



# ఉగ్రదాడిని కట్టడి చేయడమే కేంద్రం లక్ష్యం

**– బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ**

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 27 – ప్రభాతవార్త:**

పెహల్గాంలో జరిగిన పాక్ ప్రేరేపిత ఉగ్రదాడి భారతదేశ సమగ్రత, సమైక్యతను, మత సామరస్యాన్ని దెబ్బతీసే కుట్ర అని బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీనాయక్ అన్నారు. ఈ కుట్రలను సమిష్టిగా తిప్పికొట్టాలని అన్నారు. ఉగ్రదాడిని కట్టడి చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. జమ్మూకశ్మీర్ భారత భూభాగంలో అంతర్భాగమేనని, ఎప్పటికీ దేశం నుంచి వేరుచేయలేరన్నారు. కశ్మీర్ సమస్యను ఆసరాగా చేసుకొని పాక్ ఉగ్రవాదులు అమాయక ప్రజలపై దాడులకు తెగబడటం దుర్మార్గమన్నారు. పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడి అత్యంత హేయమని అన్నారు. నాడు బ్రిటీష్ దొరలను దేశం నుంచి వెళ్లగొట్టేందుకు కులమతాలకు అతీతంగా పోరాటం చేశామని, నేడు ఉగ్రవాదులను తరిమేందుకు పోరాడదామని, దేశ సమైక్యతకు పాటు పడదామని పిలుపునిచ్చారు.



## కెసిఆర్ వరంగల్ సభకు భారీగా తరలి వెళ్లిన గులాబీ శ్రేణులు

**– కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**

**– గ్రామ గ్రామాన పార్టీ పతాకాల ఆవిష్కరణ**

**కామేపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

వరంగల్ లోని ఎలుక తుర్తి సమీపంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం, పార్టీ అధినేత కెసిఆర్ సార ధ్యంలో నిర్వహించిన బిఆర్ ఎస్ రజతోత్సవ మహాసభకు కామేపల్లి మండలం నుండి బిఆర్ఎస్ శ్రేణులు, అభిమాను లు భారీగా తరలి వెళ్లారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరి ప్రియ నాయక్ పిలుపు మేరకు జిల్లా నాయ కులు అంతోటి అచ్చయ్య, మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, వడియాల కృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు, సామ మోహన్ రెడ్డి సారథ్యంలో ప్రత్యేక బస్సుల్లో భారీగా తరలి వెళ్లారు. పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని గ్రామ గ్రామాన, వాడవాడల్లో పార్టీ పతాకాలన ఆవిష్కరిం చారు. గులాబీ జెండాలు, టోపీలు, చొక్కాలు ధరించి గ్రామ పురవీధుల్లో ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించారు. కెసిఆర్ చిత్రపటానికి పాలా భిషేకం చేసిన అనంతరం ప్రత్యేక బస్సుల్లో వారు వరంగల్ సభకు బయలుదేరి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో ఆ పార్టీ నాయకులు తీర్థాల చిదంబరరావు, బట్టు శంకర్ నాయక్, కన్నమాల రాంబా బు, అజ్మీర రాజు నాయక్, చిప్పలపల్లి శ్రీనివాసరావు, కన్నమాల వెంకటేశ్వర్లు, అజ్మీర కుమార్, చిప్పలపల్లి పుల్లయ్య, మేదర శ్రీనివాస్ రావు, తూము బాబు, ఆదూరి ప్రసాద్, గుజ్జర్లపూడి సత్యనా రాయణ, పగడారపు రామ్మూర్తి, ముత్యం రామకృష్ణ, జాటోత్ జాయ్ లూసి, పుచ్చకాయల ఉ దయ్ కిరణ్, ఏ. నరేష్, గుంపెన పల్లి అనంతరాములు, దుద్దు కూరి రాంబాబు, కొనకంచి శంకర్ రావు, జరపల భగవాన్, వీరన్న, లాకావత్ బీమా, మూడు శ్రీను, బత్తుల నారాయణ, తదితరులు ఉన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఘనంగా తూము చౌదరి పెళ్లిరోజు వేడుకలు



**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 27 – ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తూము చౌదరి పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డిలు పాల్గొని ప్రత్యేకంగా తూము చౌదరి దంపతులతో కేక్ కట్ చేయించారు. వారికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. మీ అన్యోన్య దాంపత్యం అందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, బాలసాని, తోట దేవీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## యాత్రికులపై ఉగ్రదాడిని అందరూ ఖండించాలి

**– బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 27 – ప్రభాతవార్త:**



జమ్మూకశ్మీర్ అందాలను వీక్షించడానికి వచ్చిన టూరిస్టులపై పాశవికంగా ఉగ్రవాదులు దాడులు చేయడం అమానవీయం అని, ఈ ఉగ్రదాడిని అందరూ ఖండించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇది భారత దేశంలోని హిందూ, ముస్లింల మధ్య గొడవలు, మతకల్లోలాలు, విద్వేశాలు రెచ్చగొట్టడానికి పాక్ ఉగ్రవాదులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడ్డారన్నారు. భారతీయులంతా ఏకమై ఉగ్రదాడిని ఖండించాలని కోరారు.

# చలో వరంగల్ కు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



మునగాల ఏప్రిల్ 27 ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజితోత్సవ వేడుకల సందర్భంగావరంగల్ జిల్లాలోని ఎలకతుర్తి నందు నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. ఊరు రా ప్రత్యేక ఆర్టీసీ బస్సుల్లో ,కార్లల్లో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు ఉదయం బయలుదేరారు. మండల కేంద్రంలో చలో వరంగల్ కు వెళ్లే ఆర్టీసీ బస్సులను స్థానిక మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, తాడువాయి పిఎసిఎస్ చైర్మన్ తొగరు సీతారాములు,మాజీ రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ సుంకర అజయ్ కుమార్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్ లు పార్టీ జెండా ఊపి వాహనాలని ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బి ఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల పాటు తెలంగాణ ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచిందని అన్నారు. తొలుత అన్ని గ్రామాల్లో తెలంగాణ జెండా ఆవిష్కరించారు. ఈ వేడుకలకు భారీ సంఖ్యలో జనం తరలి వెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం. కృష్ణ, నాగిరెడ్డి, లక్యా నాయక్,.ఎల్ పి రామయ్య, చీకటి. శ్రీను, వేట శివాజీ, నరసింహారావు, నాగబాబు, దొంగరి శ్రీను, గురుమూర్తి, అంజి, రాజేష్ , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వ సమ్మేళనం... పూర్వ విద్యార్థుల సామాజిక కార్యక్రమంలో పాల్గొనాలి

అనంతగిరి ఏప్రిల్ 27 ప్రభాత వార్త:

పూర్వ విద్యార్థులు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని పూర్వ విద్యార్థులు ఆకాంక్షి ంచారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1987 సంవత్సరం 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం ఉత్సాహభారతంగా సాగింది. ఈ కార్యక్రమంలో 42 మంది విద్యార్థిని విద్యార్థులు కుటుంబాలతో కలిసి పాల్గొన్నారు సమ్మేళనంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ 38 సంవత్సరాల తర్వాత చిన్ననాటి ఘటనలు ఆనాటి తీపి గుర్తులను పంచుకున్నారు. వారి కుటుంబాల గురించి వివరాలను పంచుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు చిన్ననాటి స్నేహితులతో ఆప్యాయంగా పలకరించుకుంటూ ఆనంద క్షణాలను పంచుకున్నారు. ఆనాటి మధుర క్షణాలను పంచుకుంటూ తమ కష్టసుఖాలను వివరించుకుంటూ ఆనందంగా గడిపారు.



విద్యార్థులు మాట్లాడుతూ పదవ తరగతి తర్వాత కుటుంబ అవసరాల రీత్యా ఎక్కడకు వెళ్లి ఎన్ని సంవత్సరాల తర్వాత ఒకచోట చేరి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు రెగ్యులర్గా నిర్వహించుకోవడంతోపాటు అన్ని కుటుంబాల రెగ్యులర్ గా కలిసిమెలిసి ఉండాలన్నారు. ఇకనుంచి ఈ బ్యాచ్ అంతా ఒక కుటుంబంలో ఉండాలని ఎవరికి కష్టాల నష్టాలు ఎదురైన అంత కలిసికట్టుగా గమ్యాలను పరిష్కరించుకోవాలని ఆకాంక్షి ంచారు. అంతకుముందు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులలో కోటేశ్వరరావు, బండ్ల సత్యనారాయణ, మాధవరావు, కె.వి ప్రకాశం వివిధ కారణాలతో



మరణించారు. వారికి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. అదేవిధంగా వారి సహ విద్యార్థులు 8 మంది మరియు కాశ్మీర్ ప్రమాదంలో మరణించిన వారికి కూడా సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, సట్టు నాగేశ్వరరావు, గురుమూర్తి, జయప్రద, వీరారెడ్డి, పుల్లయ్య, విద్యార్థులు అనసూయ, మస్తాన్, కొండయ్య, పావని, సాదే.కోటేశ్వరావు, పీవీ. నారాయణ, మదన్మోహన్, ఎం. శ్రీనివాసరావు, మజీద్, బాబు, కే .శ్రీను, శ్రీ పోతుల. లింగయ్య , పూర్ణ చందర్రావు, కాటేపల్లి .శ్రీనివాసు, చంద్రకళ,

## చలో వరంగల్ సభకు భారీగా వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు



అనంతగిరి ఏప్రిల్ 27 ప్రభాత వార్త:

మండలం లోని బొజ్జ గూడెం తండా గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు వరంగల్ లోని ఎల్కతుర్తి జరిగే బీఆర్ఎస్ రజోత్సవ బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లారు.ఆదివారం ఉదయమే నాయకులు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు.మండల కేంద్రం చేరుకొని కోటగిరి మండల బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ నాయక్ సారధ్యంలో గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్య రవి ఆధ్వర్యంలో జెండా ఊపి చలో వరంగల్ యాత్ర ప్రారంభించారు.ప్రారంభించారు.వరంగల్ వెళ్ళిన వారిలో మాజీ సర్పంచ్ గుగులోతు పంతులు,ధారావత్ రామకృష్ణ,సైదులు, లచ్య,గొప్య,రవి,భరద్వాజ్, గుగులోతు సైదులు,మోతిలాల్,శ్రీను, తులసిరామ్, సుబ్బారావు, లింగా,వెంకన్న,చిన్న,( శీను ఉన్నారు.

## వేసవి క్రీడా శిబిరం ప్రారంభం



నడిగూడెం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

నడిగూడెంలో ఎలుగూరి వెంకన్న యువసేన ఆధ్వర్యంలో ఆదివారం వేసవి వాలీబాల్ క్రీడా శిబిరాన్ని ప్రారంభించారు. వెంకన్న కుమారుడు కానిస్టేబుల్ కిరణ్ వాలీబాల్ క్రీడాకారులకు మూడు వాలీ బాల్స్ బహూకరించారు.ఫిజికల్ డైరెక్టర్ గుండు శ్రీధర్ వాలీబాల్ అందజేశారు. క్రీడా శిబిరాన్ని నిర్వహించేందుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. క్రీడా శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలను పెంపొందించుకొని క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు పల్లపు నాగేశ్వరరావు , ఎలుగూరి సతీష్, తెలుగురి నాగరాజు, రియాజ్, ఇంతియాజ్, మేకల వీరయ్య, ఉపేందర్, గోపాల చారి, శ్రీకాంత్, షకీల్, అజయ్, గోపి, హరీష్, శ్రీను, ఆకాష్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రవేశ పరీక్ష

నడిగూడెం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

202526 విద్యా సంవత్సరానికి గాను మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్లో ఆరవ తరగతిలో ప్రవేశానికి గాను ఆదివారము నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 57 మంది విద్యార్థులకు గాను 21 మంది విద్యార్థులు హాజరైనట్లు చీఫ్ సూపరిండెండెంట్ వీర శేఖర్ తెలిపారు. అదేవిధంగా ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మిగిలిపోయిన సీట్లకు గాను 20 మంది హాజరు కావలసి ఉండగా 9 మంది హాజరైనట్లు తెలిపారు. ఆరవ తరగతి పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి 4 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించారు. పకడ్బందీగా ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపార్టుమెంటల్ ఆఫీసర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పేషెంటుకు ఆర్థిక చేయూత



కోదాడ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థి ఎండి. ఇషాద్ తండ్రి ఎండి. యాకూబ్ పట్టణంలో ముస్లిం బజార్లో రిక్షా తొక్కుతూ కుటుంబం గడుపుతున్నాడు. అతనికి క్యాన్సర్ వ్యాధి రావడం వలన రిక్షా తొక్కడం ఆగిపోవడం, కుటుంబం గడవడం భారంగా , ఇబ్బందిగా ఉన్న పరిస్థితిని తెలుసుకున్న పాఠశాల ఉపాధ్యాయులు అతనికి ఆదివారం 15000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. నిరుపేద కుటుంబం అనారోగ్య పరిస్థితుల్లో ఆపదలో ఉన్నప్పుడు ఆర్థిక చేయూత అందించి ఆదుకున్న ఉపాధ్యాయుల దాతృత్వాన్ని మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ స్ఫూర్తిదాయకమని అభినందించినారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, షేక్. ఖాజా మియా, బడుగుల సైదులు, వినకొల్లు శ్రీనివాసరావు, ఎండి.ముక్తార్ ఆర్థిక చేయూత అందించారు.




## టూరిస్టులపై ఉగ్రదాడి అమానుషం

### - అరోరా స్కూలాఫ్ నర్సింగ్ చైర్మన్ హరిబాబు

పాల్వంచ, ఏప్రిల్ 27 – ప్రభాతవార్త:



జమ్మూకశ్మీర్‌లోని పెహల్గాంలో టూరిస్టులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడం దారుణం, చాలా బాధాకరమైన విషయం, ఇలాంటి దారుణానికి కులం, మతంతో ఎలాంటి సంబంధం లేదని, ఇలాంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని అరోరా స్కూలాఫ్ నర్సింగ్ చైర్మన్ డాక్టర్ హరిబాబు డిమాండ్ చేశారు. చేతల ద్వారా, చూపుల ద్వారా, ఆలోచన ద్వారా, ఎవరికైనా నష్టం కష్టం కలిగిస్తే మీరు విశ్వాసులే కారు అని ధర్మం చెప్తుందన్నారు. అరాచక శక్తులను అంతం చేద్దామని, ఉగ్రవాదానికి, మతోన్మాదానికి మానవత్వంతో సంబంధం ఉండదని, ఇలాంటి వ్యవస్థన కూకటి వేళ్లతో పెకిలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లేకపోతే భవిష్యత్తులో అనర్థాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. పెహల్గాంలో టూరిస్టులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడం దారుణం అని చాలా బాధాకరమైన విషయం అన్నారు. ఇలాంటి దారుణానికి ఒడిగట్టిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## కళాకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి

### - రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 27 – ప్రభాతవార్త:

ప్రాచీన కళలను ప్రోత్సహించే విధంగా కళాకారుల సంక్షేమానికి తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తున్నదని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పాలకొయ్యతండాలో ఉప్పలపూడి రాము (డప్పు రాము) ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుశీల విజయకుమార్ నాట్యాలయం ను ఆదివారం ఉదయం కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... ప్రస్తుత తరుణంలో కళారంగం క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటుందని, కళలకు చేయూతనివ్వడం సామజిక బాధ్యత అని అన్నారు. జానపద కళాకారులు సంప్రదాయంగా నృత్యాల్లో శిక్షితులవుతున్నారని కొత్వాల అన్నారు. ఈ సందర్భంగా కొత్వాల డప్పు రాముని అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఉప్పలపూడి రాము (డప్పు రాము), మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కళాకారులు పాకలపాటి రోశయ్య చౌదరి, గద్దర్ బాషా, షరీఫ్ బాబా, ఖాసీం, వీర మోహన్, పాతూరి రామ మోహన్ రెడ్డి, గోవర్ధన్, నవీన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పులి సత్యనారాయణ, పుప్పాల వెంకటేశ్వర్లు (బాబు), నాయకులు తులసీరామ్, లక్ష్మీ, నాయకురాలు నాగమణి, రాంబాబు, అరుణ, రంగమ్మ, మంగమ్మ, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.



# ఆనందాల నడుమ భరత్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## - నాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్న మిత్రులు



**మధిర ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

పాతికేళ్ల క్రితం పట్టణంలోని భరత్ విద్యాసంస్థల్లో చదువుకున్న విద్యార్థులంతా కలిసి ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకుని తమ గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. 1999 2000 విద్యా సంవత్సరం లో 10 వ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని పూర్వ విద్యార్థులు ..నరేష్, పరమేశ్వర్, ఫణీంద్ర, రమేష్, స్వాతి ,షాజహాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ హోదాల్లో స్థిరపడిన మిత్రులందరు కలిసి చిన్నపిల్లలుగా మారి పాఠశాల లో తాము చేసిన అల్లర్లు ఆటపాటలు చిలిపి పనులనుతీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. స్నేహితులందరు కలుసుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మేము ఉన్నత స్థాయిలో కి వెళ్ళడానికి కారణమైన భరత్ విద్యాసంస్థల డైరెక్టర్ శీలంవెంకటరెడ్డి కరస్పాండెంట్ విద్యాలతలతో పాటు చదువు చెప్పిన గురువులైన ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, వెంకట్రామి రెడ్డి, బ్రహ్మ రెడ్డి, కరీముల్ల, నాగార్జున, పిల్లి.నరసింహారావులను ఎప్పటికీ మర్చిపోలేమని వారందరిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి మాట్లాడుతూ, 25 సంవత్సరాల క్రితం పాఠశాలలో చదువుకుని ఈ విధంగా అందరూ కలుసుకోవడం ఆనందంగా ఉందని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. భరత్ విద్యాసంస్థలను గత మూడు దశాబ్దాలుగా ఉన్నతి స్థాయిలో నిలిపిన విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి,పాటలు, డ్యాన్స్‌లతో అలరించారు.

# కమ్యూనిస్టుల పోరాటాల ఫలితమే ఉపాధి హామీ పథకం

## - సమస్యల పరిష్కారం కోసం ఉద్యమానికి సిద్ధం

## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు




**మధిర,ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

పేద వర్గాలకు కార్మిక రంగానికి కమ్యూనిస్టుల పోరాటాల ఫలితమే ఉపాధి హామీ పథకంతో పాటు కార్మికులకు హక్కులు దక్కాయని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బెజవాడ రవిబాబు అన్నారు. ఆదివారం సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం శిలువేరు శ్రీనివాసరావు అధ్యక్షతన ఆర్టీసీ యూనియన్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన బెజవాడ రవిబాబు,సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు లు మాట్లాడుతూ, కార్మికులు, పేద ప్రజల పక్షాన నిల్చున్నది ఎర్రజెండానేనని, వారికి అనేక హక్కులు, సౌకర్యాలు సాదించి పెట్టింది ఎర్రజెండానేనని అన్నారు. కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక సిపిఐ పోరాటం ఉందని అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి హామీ చట్టం సాధించి పెట్టింది కమ్యూనిస్టులేనని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల చట్టాలని, హక్కులను కాలరాసే చర్యలకు పాల్పడుతోందని దీని గ్రామీణ కార్మికులు, ప్రజలు వ్యతిరేకించి కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తున్న పోరాటాల్లో కలసిరావాలని పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా అన్ని గ్రామాల్లో, కార్మిక క్షేత్రాల్లో జెండావిష్కరణలు జరపాలని, సదస్సులు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి చికాగో అమరవీరుల స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మంగళగిరి రామాంజనం, తలారి రమేష్, ఏఐటీయూసీ నాయకులు ఊట్ల రామకృష్ణ, అన్నవరపు సత్యనారాయణ, జల్లా బ్రహ్మం, నరసింహారావు, నాయకర్, పొన్నవెల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పంటను ధ్వంసం చేసిన నేషనల్ హైవే అధికారులు

**చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 27 :**

నాగపూర్ అమరావతి నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో అధికారులు కోదుమూరు రైతుల పంటలను ధ్వంసం చేయడంతో ఆదివారం ఉదయం అక్కడ ఉద్రిక్త పరిస్థితుల్లో చోటు చేసుకున్నాయి బాధిత రైతులు వేముల శ్రీను నీరుడు గోవిందరావు తెలిపిన వివరాల ప్రకారం రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు నేషనల్ హైవే అధికారులు ఆదివారం ఉదయం భారీ యంత్రాలతో పొలాలను చదును చేసేందుకు పని ప్రారంభించడం జరిగిందన్నారు విషయం



తెలుసుకున్న రైతులు అక్కడికి చేరుకొని తమ పొలాల్లో పంట ఉందని ఒక్కరోజు సమయం ఇచ్చి మేము పంటను ఇంటికి తీసుకొనివెళ్తామని ప్రాదయ పడిన గాని అధికారులు పోలీసుల



రక్షణతో పంట పొలాన్ని ధ్వంసం చేయడం జరిగిందన్నారు దీంతో అక్కడ ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది ఈ క్రమంలో రైతు సంఘం నాయకులు కూచిపూడి రవి, కొన్ని సీతయ్య, నక్కనబోయిన కృష్ణ , అక్కడికి చేరుకొని ఖమ్మం ఆర్డిఓ నరసింహారావుకు, వైరా ఎసిపి రెహమాన్ తో చర్చలు జరిపారు రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు ఈ విషయాన్ని రైతులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లడంతో భట్టి ఫోన్లో ఖమ్మం కలెక్టర్ ,ఆర్డీవోలతో మాట్లాడి రైతులకు న్యాయం చేసి సమస్యను పరిష్కరించే వరకు పనులు నిలుపుదల చేయాలని భట్టి ఆదేశించారు దీంతో నేషనల్ హైవే అధికారులు పనులు నిలిపివేశారు సోమవారం రైతులతో కలెక్టర్ చర్చలు జరపనున్నారు ఈ క్రమంలో వైరా సర్కిల్ ఇన్స్పెక్టర్ సాగర్ భారీ పోలీసుల బంధ బస్తూ ఏర్పాటు చేశారు.




# బోనకల్ మండలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**బోనకల్, ప్రభాతవార్త :**



ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసు మేరకు బోనకల్ మండలానికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం మండలంలోని తూటికుంట్ల గ్రామంలో ఆదివారం జరిగింది. బోనకల్, గార్లపాడు, గోవిందాపురం, జానకీపురం, ముష్టికుంట్ల, పెద్దబీరవల్లి, రామాపురం, తూటికుంట్ల గ్రామాలకు చెందిన 23 మందికి రూ. 6,93,500 విలువైన చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఆత్మకమిటీ డైరెక్టర్ తుళ్లూరి లక్ష్మినర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొంతు నారాయణ, సాధినేని రాంబాబు, కన్నెటి సురేష్, బోయినపల్లి మురళి, గొడుగు కృష్ణ, ఏసుపోగు యేలియేలు, చిలకా శివ, ఇరుగు కృష్ణ, రాములు, తుళ్లూరి రామయ్య, కమతం లక్ష్మయ్య, తుళ్లూరి వెంకటేశ్వర్లు, నల్లమోతు శ్రీను, ముక్తారపు వెంకటేశ్వర్లు, కంచర్ల వెంకటేశ్వర్లు, రమేష్, ఊటుకూరు శ్రీను, మూడు రామకృష్ణ, వంగూరి శ్రీను, చిగూరుపాటి కృష్ణ, మోదుగు కోటయ్య, సురభి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా తరలిన గులాబీ శ్రేణులు

**మధిర ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**



వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో ఆదివారం నిర్వహించిన టిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు మధిర నుండి పెద్ద ఎత్తున శ్రేణులు తరలి వెళ్లారు. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్రాజు ఆధ్వర్యంలో మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించి జరగనున్న కెసిఆర్ భారీ బహిరంగ సభ కు బయలుదేరారు. అలాగే జిల్లా నాయకులు మొండితోక జయాకర్ నేతృత్వంలో కూడా మండల పట్టణ నాయకులు పెద్ద ఎత్తున సభకు తరలారు. మధిర ఎర్రుపాలెం మండలాల నుండి ఆర్టీసీ బస్సులు ప్రైవేట్ బస్సులు కార్లలో సుమారు వెయ్యి మంది సభకు తరలి వెళ్లినట్లు సమాచారం.

# హమాలీల పొట్ట కొడుతున్న బినామీలు..?

**-కష్టం ఒక్కరిది... సొమ్ము మరొకరిది ..**
**-బ్రతుకు తెరువు ఒకరిది.. అమ్ముకోవడం మరొకరది..**
**-పందిలపల్లి గుడ్ షెడ్‌లో పేట్రేగిపోతున్న బినామీల జోరు...**
**-10 గూడ్స్ వ్యాగన్ లో పెంచాలంటూ స్థానిక హమాలీలు విజ్ఞప్తి**
**-పట్టించుకోని సంబంధిత అధికారులు**

చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 27 :

ఎండకు ఎండి వానకు తడిసి ఉదయం నుంచి సాయంత్రం వరకు రెక్కలను ముక్కలుగా చేసుకొన్న గాని కనీసం ఇల్లు గడిచే పరిస్థితి లేదని ..ఖమ్మం స్వంతం హమాలీలు పనికి రాకుండా వేరే ప్రవేట్ కూలీలను బినామీలుగా పెట్టుకొని తమ పనుల్ని అమ్ముకొని యమ దర్జాగా ఎక్కువ కూలి పొందుతు మా స్థానికుల హమాలీల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్న ఘటన మండలంలోని పందిలపల్లి రైల్వే గుడ్ షెడ్డు లో చోటుచేసుకుంది .... స్థానిక అమాలీలు తెలిపిన వివరాల్లోకి వెళితే మండలంలోని పందిళ్ళపల్లి రైల్వే గుడ్ షెడ్డు లో నిత్యం వ్యగాన్స్ ద్వారా రైల్వే నిలయంలో ఎరువులు ఇతర ధాన్యం ముడి సరుకులు ఎగుమతి చేసుకోవటం జరుగుతుంది ఇది గతంలో ఖమ్మం లో ఈ గుడ్ షెడ్డు ఉండేది ఇది కాస్త నూతనంగా పందిలపల్లి కి గుడ్ షెడ్డు ను కేంద్రం ఏర్పాటు చేశారు దీంతో ఇప్పటివరకు ఖమ్మంలో ఉన్నటువంటి కాస్త పందిలపల్లికి రావడంతో స్థానిక హమాలీలకు,స్థానికేతర్ల హామలిలకు మధ్య విభేదాలు భగ్గుమన్నాయి... దీంతో వివిధ రాజకీయ పార్టీలు ప్రధానంగా అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు పూర్తి స్థాయి లో జోక్యం చేసుకొని అట్టి పనిని స్థానికులకు స్థానికేతరులకు సరి సమానంగా పంచి ఆ విధంగా చేసుకోవాలని ఎటువంటి వివాదాలకు వెళ్లకూడదని సర్దుబాటు చేశారు కానీ అసలు కథ ఇప్పుడు మొదలైంది అన్నట్టు ఉంది... ఖమ్మం కు చెందిన హామాలీలు దర్జాగా తమ పనులను వేరే ఆయా పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకొని ఏమీ తెలియనట్టు బినామీలు పేర్లు పెట్టుకొని పని చేస్తున్నారని వారు తెలిపారు ఇదిలా ఉండగా స్థానికంగా ఉన్నటువంటి హమాలీలు సుమారు 220 మందికి పైగా ఉండటంతో వీళ్లకు 21 వ్యాగన్లు కేటాయించటం జరిగిందని 141 మంది ఉన్నా ఖమ్మం హమాలీ బినామీలకు అదే 21 గూడ్స్ వ్యగాన్లు కేటాయించడం ద్వారా తీవ్రంగా మేము నష్టపోతున్నమని స్థానిక హామలీలు మండి పడుతున్నారు పనిచేయకుండా ఇంట్లో ఉన్నటువంటి అమాలీలకు అదే గూడ్స్ వ్యగన్స్ ను కేటాయించడం నిత్యం కష్టపడే వారికి కూడా సమానంగా వేగన్స్ కేటాయించడం ద్వారా కూలి పడటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇదేమిటి మేము అడిగితే ఖయ్యానికి కాలు దువుతున్నారని వారు అన్నారు కనీసం ఉదయం నుంచి సాయంత్రం వరకు చేసిన గాని ఇల్లు గడిచే డబ్బులు కూడా రావడం లేదని కుటుంబ పోషణ భారంగా ఉందని స్థానిక హమాలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి స్థానిక హమాలీలకు అదనంగా 10 గూడ్స్ వ్యాగాన్స్ కేటాయించి మమ్మల్ని ఆదుకోవాలని వారు కోరుతున్నారు.





**-ఇల్లు గడవడం లేదు ..**
**-హమాలీల సంఘం అధ్యక్షుడు మిరియాల నరసింహారావు**

స్థానిక హమలీలు ఎక్కువగా ఉండటం ద్వారా వ్యాగన్లు తక్కువగా ఉండటంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు చేసిన గాని కనీసం ఇల్లు గడిచే కూలి డబ్బులు కూడా రావడం లేదని కుటుంబ పరిస్థితి దారుణంగా ఉందని హమాలీల సంఘం అధ్యక్షుడు మిరియాల నరసింహారావు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా స్థానిక హామాలీలపై కనికరం చూపి అదనంగా పది వ్యాగన్లు పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ వ్యాగాన్లు పెంచడం వల్ల స్థానికులకు కూలి పడటం వల్ల కుటుంబ పోషణ భారం కాకుండా ఉంటుందని ఆయన కోరారు.

# నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులవండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్ధపు బిందె లో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు పొడిచేటి రామభద్రాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# పీడిత ప్రజల సాయుధ పోరాట యోధుడు మధుసూదన్ రావు

**-కొనియాడి ఘన నివాళులర్పించిన తమ్మినేని, ఎంపీ మల్లు రవి, స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఇతర ప్రముఖ నాయకులు**
**-కిలోమీటర్ల మేర బారులు తీరిన ప్రజాభిమానులు**
**-భౌతికఖాయాన్ని ప్రభుత్వ వైద్యశాలకు అప్పగింత**

కొణిజర్ల ఏప్రిల్ 27 ప్రభాత వార్త :

మండల పరిధిలో గల లాలపురం గ్రామానికి చెందిన కమ్యూనిస్టు ముద్దుబిడ్డ, నిరంతర కర్తవ్య బోధకుడు,విలువల వరవడి శిఖరం, పేద బడుగు బలహీన పీడత వర్గాల ప్రజల క్షేమం కోసం, తన ప్రాణం ఉన్నంతవరకు పోరాటం కొనసాగించిన సాయుధ పోరాట యోధుడు, అమరజీవి కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు ఆదివారం ఉదయం ఏడు గంటల సమయంలో అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మృతి యావత్ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిస్టులను దిగ్భ్రాంతికి గురిచేసింది. విషయం తెలుసుకున్న ఆ పార్టీ ప్రముఖులు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, స్థానిక వైరాయం శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్, వివిధ పార్టీల ప్రముఖ నాయకులు, అమరజీవి మధుసూదన్ రావు స్వగృహానికి చేరుకొని ఆయన భౌతికఖాయానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభకు హాజరైన నాయకులు మాట్లాడుతూ ఓ గొప్ప కమ్యూనిస్టు శిఖర యోధుడు అమరజీవి కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావును కోల్పోవడం చాలా బాధాతప్తమైన,దురదృష్టకరమని, అంతటి గొప్ప ఆనన్య సామాన్య కృషివలుడు కమ్యూనిస్టు పార్టీకి చాలా గర్వకారణమని, విలువలతో కూడిన కమ్యూనిస్టుల జీవితం చాలా గొప్పదని , పోలీసుల నిర్భందాలు, బాంబుల మోతలూ,బెదిరింపులకు వెనకడుగు వేయకుండా అనగారిన పేద పీడిత వర్గాల ప్రజల కోసం తుపాకీ చేతపట్టి సాయుధ పోరాటం చేసిన గొప్ప కమ్యూనిస్టు నాయకుడని, తాను నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని కడవరకు కొనసాగించి, తొలితరం కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో ముందు ఉండడమే కాకుండా, నేటి కమ్యూనిస్టులకు తనదైన శైలిలో సూచనలు సలహాలు ఇస్తూ దిశా నిర్దేశం చేస్తూ, ముందుకు నడిపించిన మహోన్నతుడని అనేక మందికి ఆదర్శప్రాయంగా ఉండటమే కాకుండా ఆయన జీవితం మాకు ఆదర్శప్రాయమని, మధుసూదన్ రావు ఆశయాల సాధనకు కంకణ బద్దులము కావాలని , ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు, ఆయా జిల్లాల సిపిఎం పార్టీ నాయకులు, కార్యవర్గ సభ్యులు,పలు పార్టీల ప్రముఖ నాయకులు,ఖమ్మం జిల్లా పరిసర గ్రామాల అభిమాన ప్రజలు, అధిక సంఖ్యలో హాజరై ఘనంగా నివాళులర్పించడమే కాక, రెండు కిలోమీటర్ల మేర పరిధిలో ర్యాలీలో పాల్గొన్న ప్రజలు లాల్ సలాం అంటూ నీరాజనాలు పలికారు . ఇట్టి కార్యక్రమానంతరం కుటుంబ సభ్యులకు కోరిక మేరకు మధుసూదన్ రావు భౌతికకాయాన్ని ప్రభుత్వ వైద్యశాలకు అప్పగించారు.









# సింగరేణి ఉద్యోగుల పిల్లలు వేసవి శిబిరాన్ని సద్వినియోగపర్చుకోవాలి

**-మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 27:




సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో భద్రాద్రి స్టేడియం పివి కాలనీ నందు ఆదివారం గంటలకు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు పలు క్రీడా శిక్షణాల నిమిత్తం వేసవి శిక్షణ తరగతులు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గ రామచందర్ ప్రారంభించారు.అనంతరం ఏరియా జనరల్ మేనేజర్ దుర్గ రామచందర్ మాట్లాడుతూ..... సింగరేణి కుటుంబాల బాల బాలికలు సెల్ ఫోన్లు వినియోగిస్తూ వేసవి సెలవులను వృధా చేసుకోకుండా వారికి క్రీడల పట్ల ఆసక్తి నైపుణ్యం పెంపొందించడం గాను వచ్చే నెల 20 వరకు ఫుట్ బాల్ , అథ్లెటిక్స్ వాలీబాల్, కరాటే ,బాస్కెట్ బాల్ విభాగాలలో వేసవి శిక్షణలు నిర్వహిస్తున్నామన్నారు. క్రీడలు శారీరక ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని చురుకుదనాన్ని సమయస్ఫూర్తి నైపుణ్యాన్ని ఎంతగానో పెంచుతామని అన్నారు. పిల్లలు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని మంచి క్రీడాకారులుగా ఎదిగేందుకు దోహదపడే ఈ శిక్షణ శిబిరంలో సింగరేణి ఉద్యోగులు 18 సంవత్సరాల లోపు వయసు గల తమ పిల్లలను అధిక సంఖ్యలో చేర్పించి వేసవి క్రీడా శిబిరాన్ని సద్వినియోపరుచుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) శ్రీ సలగల రమేష్, పి.బి. అవినాష్ , ప్రాతినిధి సంఘం నాయకులు వి. కృష్ణం రాజు ,ఏరియా సెక్యూరిటీ అధికారి కె.శ్రీనివాస్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీ , కోచ్ లు, సింగరేణి ఉద్యోగులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఎఫ్ఐ ఓ విశ్వవిద్యాలయం..

**-లౌకిక తత్వంపై మాట్లాడితే యూనివర్సిటీల నుంచి సస్పెన్షన్**

**-శ్రమజీవుల పక్షాన నిలిచేది ఎస్ఎఫ్ఐ**

**-ఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు నితీష్ నారాయణ్**

**-ముగిసిన ఎస్ఎఫ్ఐ ఐదవ రాష్ట్ర మహాసభలు**

**-17 అంశాలపై తీర్మానాలు.. నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక**





ఖమ్మం విద్యా విభాగం, ప్రభాత వార్త :

ఎస్ఎఫ్ఐ ఓ విశ్వవిద్యాలయం లాంటిదని... ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు నితీష్ నారాయణ్ అన్నారు. స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం పునాదులపై ఇది నిర్మితమైందని తెలిపారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం హిందుత్వ ఎజెండాతో ముందుకు సాగుతోందని... సెక్యులరిజంపై మాట్లాడినందుకు స్కాలర్స్ ను యూనివర్సిటీల నుంచి బహిష్కరిస్తోందని చెప్పారు. ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రం (సీతారాం ఏచూరి నగర్)లో మూడు రోజులు కొనసాగిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదవ మహాసభలు ఆదివారం ముగిశాయి. చివరి రోజు సభలో భాగంగా నితీష్ నారాయణ్ ముఖ్యోపన్యాసం చేశారు. ఎస్ఎఫ్ఐ విశ్వవిద్యాలయం లాంటిది. ... ఎలా జీవించాలో... ఎలాంటి వర్గ దృక్పథం కలిగి ఉండాలో.. నేర్పుతోందన్నారు. ధనిక, ఫ్యూడల్ భావజాలానికి వ్యతిరేకంగా శ్రమజీవుల పక్షాన ఈ సంఘం నిలబడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన విద్యార్థి నేతలను విద్యాలయాల నుంచి సస్పెన్షన్ చేస్తుందన్నారు. విద్యార్థి సమస్యలపై ప్రశ్నించినందుకు విద్యార్థి నేతలపై దేశద్రోహం కేసు నమోదు చేస్తున్నారని తెలిపారు. లౌకిక విధానంపై మాట్లాడినందుకు టీఐఎస్ఎస్ రీసెర్చ్ స్కాలర్ రాందాస్ పై రెండేళ్ల వేటు వేసిన విషయాన్ని ప్రస్తావించారు. ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ హెచ్ సీయూ భూముల కాజేస్తున్నారన్నారు. ఎస్ఎఫ్ఐ దేశానికి ఎంతోమంది నిష్ణాతులను ఇచ్చిందని తెలిపారు. జై భీమ్ చిత్ర ఇతివృత్తానికి సంబంధించిన జస్టిస్ చంద్రు ఎస్ఎఫ్ఐకి చెందిన వారే కావడం గర్వకారణం అన్నారు. ప్రముఖ జర్నలిస్ట్ ఎన్. రామ్ ఎస్ఎఫ్ఐ మొట్టమొదటి జాతీయ అధ్యక్షుడని తెలిపారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం దిశగా విద్యార్థుల దృక్పథం ఉండేలా ఎస్ఎఫ్ఐ కృషి సల్పాలన్నారు. త్యాగధనులు పుట్టిన గడ్డ ఖమ్మంలో మహాసభలు జరుగుతుండడాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. భూ పోరాట యోధుల గడ్డ ముదిగొండ అని. .. ఖమ్మం చుట్టూ ఉద్యమాల చరిత్రే అల్లుకొని ఉందన్నారు. జాతీయ అధ్యక్షులు వీపీ సాను సంఘం నిర్మాణం పై మాట్లాడారు. .

**-విద్యా కాషాయీకరణను వ్యతిరేకించాలి**

**-కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు**

విద్యారంగాన్ని కాషాయీకరణ చేసే కుట్రలో భాగంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. ఖమ్మంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఐదవ మహాసభలో చివరి రోజు సౌహార్థ సందేశం ఇచ్చారు. విద్యారంగంలో జ్యోతిష్యం, మూఢ విశ్వాసాలను చొప్పించి పాఠ్యపుస్తకాలను మార్చేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కోయ చంద్రమోహన్, ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు పిట్టల రవి, సీఐటీయూ నాయకులు కల్లూరు మల్లేష్, ఎస్ఎఫ్ఐ పూర్వ నాయకులు నాగేశ్వరరావు తదితరులు సౌహార్థ సందేశాలిచ్చారు. మహాసభల్లో మొత్తం 17 తీర్మానాలను ఆమోదించారు. చివరగా రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు.

**-మహాసభ తీర్మానాలు...**

ఎస్ఎఫ్ఐ ఐదవ రాష్ట్ర మహాసభ మొత్తం 17 తీర్మానాలను ఆమోదించింది. నూతన జాతీయ విద్యావిధానం2020 రద్దు చేయాలి, విద్యార్థి సంఘ ఎన్నికలు నిర్వహించాలి, తెలంగాణ రాష్ట్రంలో గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలి, మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచి రెగ్యులర్ గా ఇవ్వాలి, మైనార్టీ హాస్టల్ ను బలోపేతం చేయాలి, మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలి, సాంకేతిక విద్యకు నిధులు పెంచాలి, ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో అక్రమ ఫీజులు అరికట్టాలి, తెలంగాణ రాష్ట్రంలో జాతీయ విద్యా సంస్థలను ఏర్పాటు చేయాలి, జిల్లాకో ఇంజనీరింగ్ కళాశాల, ప్రతినియోజక వర్గానికో పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేయాలి, ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి, ప్రైవేట్ యూనివర్సిటీలను వెనక్కి తీసుకోవాలి, విద్యార్థినులపై దాడులు, అత్యాచారాలను అరికట్టాలి, పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి, విద్యాశాఖలో ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి, ప్రతీ పీహెచ్‌డీ విద్యార్థికి ఫెలోషిప్ ఇవ్వాలి, విద్యారంగంలో మత విద్వేషాలు వ్యతిరేకించాలి తదితర తీర్మానాలను సభ ఆమోదించింది.




# ఘనంగా విశ్రాంత రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

**-గాలి శెట్టి కార్టూన్ల సందడి పుస్తక ఆవిష్కరణ**

ఖమ్మం ప్రభాత వార్త ప్రత్యేక ప్రతినిధి :



ఉమ్మడి ఖమ్మం జిల్లా రెవిన్యూ శాఖ విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం ప్రథమ వార్షికోత్సవ వేడుక ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు . ఆదివారము ఖమ్మం , నగరంలో స్తంభాద్రి బ్యాంక్ చైర్మన్ ఎర్నేని రామారావు అధ్యక్షతన కార్యక్రమ కన్వీనర్ బసవరాజు ఉపేందర్ రావు , కమిటీ సభ్యులు నాగాచారి ,సాంబశివరావు ,సుదర్శన్ రావు, శ్రేష్ఠి ఆంజనేయులు ,తదితరుల తో ఘనంగా నిర్వహించారు ..ముఖ్యఅతిది ఆశర్వాదం, గౌరవ అతిథి ఎమ్ సుధాకర్ విశిష్ట అతిది ఎమ్ సుబ్బయ్య ,సభలో పాల్గొని మంచి సందేశాలి చ్చారు..మొత్తం 1 79 మంది , హాజరు అయినారు ..కొత్తగా రిటైర్డ్ అయిన వారు గతంలో రానివారు 39 మందికి మెమెంటో శాలువ తో సన్మానించారు ..80 ఏళ్ల వయసుకు పై బడినవారు సుమారు 9 మంది వచ్చారు ..అందరి సహకారంతో కార్యక్రమం నిర్వహించగలిగామని బసవరాజు ఉపేందర్ రావు తెలిపారు ..ఈ కలయిక అందరిని ఒక దగ్గర చేర్చి సంతోషం పంచుకునేందుకు కారణమయింది అని వారు పేర్కొన్నారు.కమిటీ అతిధులను సత్కరించింది ..వచ్చే సంవత్సరం 2026 ఫిబ్రవరి నెలలో మహిళా ఉద్యోగుల తో కలిపి నిర్వహిస్తామని తెలిపారు .

**.... గాలి శెట్టి కార్టూన్ల సందడి పుస్తక ఆవిష్కరణ**

ఈ కార్యక్రమంలో రిటైర్డ్ తాసిల్దార్ ప్రఖ్యాత , కార్టూనిస్ట్ గాలిశెట్టి వేణుగోపాల్ కార్టూన్లతో రూపొందించిన గాలి శెట్టి కార్టూన్ల సందడి అనే పుస్తకాన్ని ఎర్నేని రామారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. కొన్ని ముఖ్యమైన సందర్భాలను తీసుకొని వాటికి అనుగుణంగా కార్టూన్లు వేసి, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అనేక , అవార్డులు పొందిన గాలిశెట్టి వేణుగోపాల్ కార్టూన్లు ఈ సమావేశంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# కాంగ్రెస్ పార్టీలో సమస్త గత నిర్మాణ సందడి

**-కష్టపడి పనిచేసేవారికి పార్టీ పదవులునిర్మాణ సభ**

**-హాజరైన పీసీసీ పరిశీలకులు శాసనసభ్యులు**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతి నిధి :



కాంగ్రెస్ పార్టీ సంస్థ గత నిర్మాణ సభ ఆదివారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగింది. ఈ సభకు జిల్లా పిసిసి పరిశీలకులు శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, బత్తిని శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన నిర్మాణ సభలో శాసనసభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు ,రాష్ట్రస్థాయి కార్పొరేషన్ ల చైర్మన్లు మండల టౌన్ , బ్లాక్ కాంగ్రెస్ స్థాయి నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఖాళీగా ఉన్న పార్టీ పోస్టులతో పాటు వివిధ కార్పొరేషన్ల అభ్యర్థులను ఖరారు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం పార్టీ కోసం అహర్నిశలు పనిచేసే నాయకులు కార్యకర్తల పేర్లను ముగ్గురు చొప్పున ప్రతిపాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామ శాఖ నుండి మండల పట్టణ బ్లాక్ కాంగ్రెస్ కమిటీలతో సహా ప్రతిపాదనలు పంపించాలని వారు కోరారు. అదే సందర్భంలో పార్టీ పదవుల్లో ఉండి పనిచేయకుండా నిర్లక్ష్యంగా ఉండేవారు స్వచ్ఛందంగా ఆ పదవులకు రాజీనామా చేయాలని కూడా వారు సూచించారు. ఈ సందర్భంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ పులి అనిల్ కుమార్ మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణం పై గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు కమిటీలకు నిర్మాణాత్మక సందేశాన్ని ఇచ్చారు. ఈ సభలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని విజయం వైపు నడిపించిన పార్టీ కార్యకర్తలు నాయకులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా పనిచేస్తూ పార్టీ చేపట్టిన సంస్థ గత నిర్మాణ ప్రక్రియ వేగంగా పూర్తి చేసేందుకు అన్ని విధాలుగా సహకారం అందించాలని కోరారు. ఈ విషయంలో కూడా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆదర్శంగా నిలిచేలా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ రాగమయి దయానంద్, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మాజీ శాసన మండలి సభ్యులు పొట్ల నాగేశ్వరరావు, జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కోఆర్డినేటర్ రాష్ట్ర రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి, సత్తుపల్లి జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కోఆర్డినేటర్ మన్నే సతీష్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, పిసిసి అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జావిద్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగళ్ల దీపక్ చౌదరి, నగర మేయర్ పి నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార ముక్తార్ , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, వేజెండ్ల సాయికుమార్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానుకొండ రాధాకిషోర్, రాష్ట్ర ఓ బి సి నాయకులు హారికా నాయుడు, పి సి సి సభ్యులు, బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు, నగర కార్పొరేటర్లు, మాజి మున్సిపల్ చైర్మన్ లు,మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా.. రాజతోత్సవ సభ

**-రఘునాథపాలెం బి ర్ యస్ మండల అధ్యక్షులు వీరు నాయక్**

రఘునాధపాలెం ఏప్రిల్ 27 ప్రభాత వార్త :



వరంగల్ జిల్లా ఎల్కా తుర్తి లో బి ఆర్ఎస్ సభకు రఘునాధపాలెం మండలం నుంచి భారీగా తరలి వెళ్లినట్లు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అజ్మీర వీరు నాయక్ పేర్కొన్నారు. ఆదివారం ప్రభాత వార్త తో మాట్లాడుతూ.. తెలంగాణ ఇంటి పార్టీ బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు రఘునాధపాలెం మండలం నుంచి 50 ప్రభుత్వ, ప్రైవేట్ బస్సులు, 20 కార్లలో సుమారు మూడు వేల కార్యకర్తలు తరలి వెళ్లినట్లు వీరు నాయక్ పేర్కొన్నారు. ఈ మహాసభతో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్తేజం కనిపించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ చాలామంది రైతులకు ఇవ్వలేదన్నారు. కొత్త పింఛన్లు ఇవ్వలేదని, పెంచుతామన్న వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పెన్షన్లు అలాగే ఉన్నాయని ఆరోపించారు. మొదట్లో ఉన్న అభిమానం ప్రజల్లో ఇప్పుడు లేదన్నారు. వంద రోజులు అమలు చేస్తామన్న హామీలు 16 నెలలు అవుతున్న చేయలేదని అన్నారు. గ్రామాల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీకే సాధ్యమన్నారు.

# రజతోత్సవంకు తరలిన గులాబీ దండు...

**-పినపాక నుంచి భారీగా వరంగల్ సభకు బీఆర్ఎస్ శ్రేణులు**

**- ప్రత్యేకంగా కార్లు, బస్సుల్లో తరలి వెళ్లిన గులాబీ దండు**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 27 :





పినపాక నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆదివారం పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభకు వరంగల్‌కు తరలిన్నారు. పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో, కార్లు, ఆర్టీసీ బస్సుల్లో తరలి వెళ్లిన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో సభకు హాజరయ్యేలా పార్టీ నాయకులు పాలు పంచుకున్నారు. అన్ని మండలాల్లో నుంచి జనం సభకు వెళ్లేలా ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు, కార్లు ఏర్పాటు చేసుకున్నారు. మండలలాల్లో పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు సుమారు 15 రోజులుగా హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభ విజయవంతం కోసం జన సమీకరణ కోసం శ్రమించి పార్టీ శ్రేణులను తరలించడంతో పాటు పార్టీ క్యాడర్‌లో రజతోత్సవ ఉత్సాహన్ని నింపారు. మణుగూరు ఏరియ నుంచి పార్టీ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులు పెద్ద సంఖ్యలో సభకు తరలిన్నారు. ఈ కార్యక్రమంలో ఏడు మండలాల పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చయ్య భౌతిక కాయానికి నివాళులర్పించిన అఖిల భారత యాదవ మహాసభ నాయకులు

కామేపల్లి, ఏప్రిల్ 27 ప్రభాత వార్త:



ఖమ్మం వ్యవసాయ మా ర్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు తండ్రి యరగర్ల పిచ్చయ్య వారి నివాసం వివి పాలెం లో అనారోగ్యంతో మృతి చెందా రు. అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్య క్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా గౌరవ అధ్యక్ష లు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, యాదవ సంఘం నాయకులు పిచ్చయ్య భౌతిక దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి నివా ళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుమారులు హనుమంత రావు నాగరాజు, వారి కుటుం బానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మనకు జన్మనిచ్చి, తమ జీవితాన్ని ధారపోసి మనలను ఉన్నత స్థితికి చేర్చిన కన్న తండ్రి మరణం తన సంతానానికి ఎంతో వేదన మిగిలిస్తుందని మల్లి బాబు యాదవ్ పిచ్చయ్య మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, తోట రామారావు, వాగదాని కోటేశ్వరరావు, శెట్టి రంగారావు, చేతుల నాగేశ్వరావు, మొరిమేకల కోటయ్య, పంకు మురళి, పంకు కిషోర్, పంకు అప్పారావు, పంకు నరసింహారావు, పరిటాల భద్రయ్య, వీరబాబు, పల్లపు భద్రం, లింగయ్య, తదితర యాదవ సంఘం ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



## అమరులకు నివాళిగా కొవ్వొత్తుల ర్యాలీ

అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 27:



మండలం లోని మొండికుంట లో కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకుడు మొండికుంట మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ ఆధ్వర్యంలో కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన మారణ హోమానికి నిరసనగా మొండికుంట గ్రామంలోని భద్రాచలం జంక్షన్ వద్ద నుండి రాజీవ్ గాంధీ విగ్రహం వరకు కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ మరియు వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ మాట్లాడుతూ 370 ఆర్టికల్ రద్దుతో ఉగ్రవాదం పూర్తిగా రద్దు అయిపోతుందని చెప్పిన మోడీ ప్రభుత్వం ఈ దారుణ ఘటనకు ఏం సమాధానం చెబుతుందని ప్రశ్నించారు. మరో వైపు ఉగ్రవాద దాడిని దేశంలో హిందూ, ముస్లిం దాడిలాగా సృష్టించడం దుర్మార్గమన్నారు. ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, దేశ ప్రజలకు ఉగ్రవాదుల నుండి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ స్వచంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిన పార్టీ శ్రేణులు

పినపాక ప్రభాతవార్త ఏప్రిల్ 27:

టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలయిన సందర్భంగా వరంగల్ జిల్లా ఎలకతూర్తి లో ఏర్పాటు చేసిన భారీ సభకు మండలం నుంచి టిఆర్ఎస్ నాయకులు, శ్రేణులు భారీ సంఖ్యలో బయలుదేరారు. కెసిఆర్ నిర్వహించే సభకు బయలుదేరిన పార్టీ శ్రేణుల వాహనాలకు మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు జెండా ఊపి ప్రారంభించారు. టిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల సందర్భంగా మండల పరిధిలోని 23 గ్రామపంచాయతీలలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు.






## మణుగూరు ఓసీలో ప్రైవేట్ యంత్రాలు పెట్టవద్దు

**-ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్27:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మణుగూరు ఓసీలో ప్రైవేట్ యంత్రాలు లోడర్, టిప్పర్లు పెట్టవద్దని ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మణుగూరు ఓపెన్‌కాస్టులో ప్రైవేట్ యంత్రాలు లోడర్, టిప్పర్లు, క్రషర్లుతో బొగ్గు ఉత్పత్తి, సరఫరా చేయుటకు ప్రైవేట్ కంపెనీ వారికి టెండర్లు ఆహ్వానించినట్లు తెలిసిందని, దీన్ని పూర్తిగా గుర్తింపు సంఘంగా వ్యతిరేకిస్తున్నమని అన్నారు. 2001లో ఏఐటీయూసీ యూనియన్ కంపెనీతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ప్రైవేట్ యంత్రాలు పెట్టుకోవద్దని ఉందన్నారు. ఇప్పటికైన యాజమాన్యం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి నాయకులు ఎంవీ రామనర్సయ్య, మేకల ఈశ్వర్‌రావు, జి. పుల్లారావు, నంబూరి శ్రీనివాసరావు, గోలి గంగాధర్‌రావు, ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్యాభ్యాసలో సహపంక్తి భోజనాలు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్27:



మణుగూరు మండలం సంతోష్‌నగర్ గ్రామంలోని శ్రీవిద్యాభ్యాస పాఠశాలలో ఆదివారం ఏలూరు జిల్లా గురవాయగూడెం గ్రామానికి చెందిన కమ్మ వెంకటరత్నారావు-విమలమ్మ దంపతుల కుమార్తె జ్ఞాపకార్థం సహపంక్తి భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం 50కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవాసభ్యురాలు జమీలా బేగం, ఆంగోత్ మంగీలాల్, పాఠశాల నిర్వాహకులు జగన్మోహన్‌రెడ్డి, కిరణ్‌కుమార్, సుహాసినిదేవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ప్రజావాణి

**- మణుగూరు విద్యుత్‌శాఖ ఏడీఈ ఉమారావు**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్27 :



నేడు మణుగూరు సబ్‌స్టేషన్ నందు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏడీఈ ఉమారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మణుగూరు సబ్‌స్టేషన్ నందు ఉదయం 10 గంటల నుంచి 12గంటల వరకు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మండలంలోని విద్యుత్ వినియోగదారులందరూ తమ విద్యుత్ సమస్యలను రాతపూర్వకంగా ఇచ్చి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

# గుర్తింపు సంఘముగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

## - ఏఐటీయూసీ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య

ఇల్లెందు అర్బన్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జేకెఓసి నందు ఫిట్ మీటింగ్ నిర్వహించారు. కాశ్మీర్ పహల్గాం జిల్లాలో ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన అమరులకు రెండు నిమిషాలు మౌనం వహించి కార్మికులు నివాళులు అర్పించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య మాట్లాడుతూ సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీలను నేరవేర్చే దిశగా యునియన్ పనిచేస్తుందని అన్నారు. డైరెక్టర్, చైర్మన్ స్థాయిలో జరిగిన సమావేశంలో అనేక డిమాండ్లు పెట్టడం చర్చించిన మూలానా జనరల్ మజ్దూర్ లను జనరల్ అసిస్టెంట్ లుగా మార్పుటకు ఉత్తర్వులు జారీచేయించడం జరిగిందని పేర్కొన్నారు. సింగరేణిలో మెరిట్ స్కాలర్ షిప్ రూ.10 వేల నుండి 16 వేలకు పెంపు కనీస అర్హత 2 వేల ర్యాంకు నుండి 8 వేల ర్యాంకు వరకు ఎంసెట్, నీట్, జేఈఈ మెయిన్స్, ఎయిమ్స్ తదితర కోర్సుల ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన సింగరేణి కార్మికుల, అధికారుల పిల్లలకు ఇప్పటివరకు ఇస్తున్న వార్షిక స్కాలర్ షిప్ మొత్తాన్ని 10 వేల నుండి 16 వేల రూపాయలకు పెంచుతూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. కనీస ర్యాంక్ 2000 లోపు నుండి 8000 లోపు వరకు పెంచినట్లు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారని తెలిపారు. కార్మికుల పిల్లలను ఉన్నత చదువుల పట్ల ఆసక్తి పెంచడానికి, ప్రోత్సహించడానికి 1998లో ఈ స్కాలర్ షిప్ పథకాన్ని ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. 2000 లోపు ర్యాంకు సాధించిన ఉద్యోగుల పిల్లలకు మాత్రమే వర్తింపజేసినట్లు చెప్పారు. అన్ని ఏరియాల నుండి అర్హులు ఉండి దరఖాస్తులు స్వీకరించి, సదరు విద్యార్థి చదివే కోర్సు పూర్తయ్యేంతవరకు ఏడాదికి 6000 రూపాయలు చొప్పున స్కాలర్ షిప్ ను కంపెనీ ప్రతి ఏడాది అందిస్తూ వచ్చిందనీ. స్కాలర్ షిప్ మొత్తాన్ని పెంచాలని వచ్చిన విజ్ఞప్తి మేరకు 2010లో దీనిని 10 వేల రూపాయలకు పెంచారన్నారు. గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలో స్కాలర్షిప్ గా చెల్లించే మొత్తాన్ని రూ.10 నుండి రూ.16 వేలకు పెంచాలని, స్కాలర్షిప్ వర్తింపును కూడా 2000 ర్యాంకు లోపు



నుండి 8000 ర్యాంకు లోపు వరకు పెంచాలని గుర్తింపు సంఘం నాయకులు యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ సానుకూలంగా స్పందించారు అన్నారు. సవరించిన స్కాలర్ షిప్ నకు సంబంధించిన సర్క్యులర్ ను డైరెక్టర్ పా జారీ చేశారు. ఈ ఉత్తర్వులు 202425 విద్యా సంవత్సరంలో ప్రవేశ పరీక్షలకు హాజరైన విద్యార్థిని విద్యార్థులకు వర్తిస్తుందని, ఈ మేరకు అన్ని ఏరియాల నుండి జూన్ 15 లోపు దరఖాస్తులు పంపించాలని డైరెక్టర్ పా వెల్లడించారు. ఎంసెట్ ప్రవేశ పరీక్షల్లో 8 వేల ర్యాంకు వరకు సాధించిన వారికి వారి కోర్సు పూర్తయ్యేంత వరకు ఏడాదికి 16,000 చొప్పున స్కాలర్ షిప్ గా సంస్థ చెల్లిస్తుందని అన్నారు. కార్మికుల సొంత ఇంటి కళ నేరవేర్చే దిశగా చర్చలు చేస్తున్నామని పేర్క్ పై ఇంకంటాక్స్ రియంబర్స్మెంట్ చేయించే విధంగా మాట్లాడుతున్నామని దానికి కమిటీలు వేయునట్లు తెలిపారు. సింగరేణి జారీ చేసిన ఉత్తర్వులలో ఏఐటియుసి గుర్తింపు సంఘం చర్చించిన పిదప ఉత్తర్వులు జారీచేస్తున్నామని లిఖిత పూర్వకంగా ఉత్తర్వులు జారీ చేస్తే ఐఎన్టీయుసి నాయకులు మా నాయకుడు మా సంఘం సాధించామని తప్పుడు ప్రచారం చేయడం సిగ్గు చేటని దుయ్యబట్టారు. కేవలం ఏఐటియుసి తోనే హక్కులు సాధించబడతాయన్నారు. ఏఐటియుసి పై తప్పుడు విమర్శలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి ఎండీ.నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, ఫిట్ కార్యదర్శులు నూనె శ్రీనివాస్, జయరాజ్, బానోత్ బాలాజీ ఖ్య బొల్లేద్దుల శ్రీనివాస్, తిరుమల రావు ,చిక్కా శ్రీనివాస్, ప్రసాద్ రెడ్డి,జక్కుల శ్రీనివాస్, పైడిరాజు, తురాయి సతీష్ కుమార్, నాదేండ్ల శ్రీనివాస్ రెడ్డి, వాంకుడోత్ రమేష్, రేమేష్ సింగ్,ఒరెం శ్రీనివాస్ సత్యరాజ్, షకీల్ ,వేంగల రవి తదితరులు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

ఇల్లెందు అర్బన్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:



పట్టణంలోని జెబిఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 20042005 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాలలో 20 సంవత్సరాల క్రితం ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను, చేసిన అల్లరిని గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 20 ఏళ్ల క్రితం విద్యార్థులు నేడు వివిధ హోదాలలో ఎదిగిన తీరుతో తాము ఎంతో సంతోషంగా ఉన్నామని తెలిపారు. పూర్వ విద్యార్థులందరూ ఒకచోట చేరి తామందరిని ఆహ్వానించడం మంచి సాంప్రదాయమని భవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదగాలని విద్యార్థులను ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలు పూలమాలలు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఉపాధ్యాయులు రఫీ, రమ, నారాయణ, రాంబాబు, అనంతలక్ష్మి, అన్నపూర్ణ, వీరయ్య, శ్రీహరి పాల్గొన్నారు.

# కర్రెగుట్టను చుట్టుముట్టిన జవాన్లను వెంటనే వెనక్కి రప్పించాలి

## - ఆదివాసీలపై హత్యాకాండను నిలిపివేయాలి
## - మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి
## :సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ

ఇల్లెందు అర్బన్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

గత మూడు రోజులుగా ములుగు ప్రాంతంలో 200 కిలోమీటర్ల విస్తరించి ఉన్న కర్రెగుట్టను 20వేల సైనిక బలగాలు చుట్టుముట్టి జల్లెడ బడుతున్నారని ఆదివాసీలను మావోయిస్టులను వదులసంఖ్యలో బూటకపు ఎన్కౌంటర్ల పేరున చంపివేస్తున్నారని వస్తున్న వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది.కర్రెగుట్ట పరిసర ప్రాంతాల్లో భయానక పరిస్థితులు నెలకొన్నాయి.తక్షణమే కర్రెగుట్టను మోహరించిన సైనిక బలగాలు వెనక్కి రావాలని,ఆదివాసి ప్రజలపై, మావోయిస్టులపై దాడులను ఆపాల ని ప్రజాప్రయోజనాలు దేశ ప్రయోజనాల రీత్యా కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో వెంటనే శాంతి చర్చలు జరపాలని ..సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీలో కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం కొమరారం పంచాయతీ కమిటీ ఆధ్వర్యంలో లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కమిటీ కార్యదర్శి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, మండల కార్యదర్శి పొడుగు నరసింహారావు మాట్లాడుతూ. ఆదివాసి ప్రజల హత్యాకాండ ను సాగిస్తున్న ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని,శాంతి చర్చలకు వస్తామని ప్రకటనలు చేస్తున్న మావోయిస్టులను పట్టుకొని కాల్చి చంపడం చట్టవిరుద్ధమని వారు




అన్నారు.కార్పొరేట్ శక్తుల కోసం అడవులను తాకట్టు పెట్టడం కోసం కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను సాకుగా చూపించి అడవిని నమ్ముకొని బతుకుతున్న ఆదివాసీలను అడవుల రక్షణకు పోరాడుతున్న ఆదివాసులకు తోడుగా ఉన్న వారిని నక్సల్స్ పేరుతో ఎన్కౌంటర్లు చేస్తుందని వారన్నారు.ప్రజాస్వామ్య బద్ధంగా శాంతి చర్చలకు వస్తామని ప్రకటించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం లెక్కచేయని తనంగా దాడులు చేస్తూ ఎన్కౌంటర్లు చేయడం మంచిది కాదని వారన్నారు. ఇప్పటివరకు కర్రెగుట్ట ఎన్కౌంటర్లో 50 మంది మరణించారని వార్తలు వస్తున్నాయని తక్షణమే కాల్పులను నిలిపివేయాలని 300 మంది మావోయిస్టులను అరెస్టు చేసినట్లు ప్రచారం జరుగుతుందని ఇన్ వారిని వెంటనే కోర్టులో అప్పజెప్పాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక వైఖరిని ప్రజలు,ప్రజాస్వా మికవాదులు,బుద్ధిజీవులు ఖండించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మోతిలాల్ నరసయ్య నాయకులు మూడు మాలు, జోగా కృష్ణ, సర్పంచ్ శ్రీను, రాజాలు తుడుం శ్రీను, వెంకట్రాం, ధర్మ భద్రయ్య పాపన్న మల్లెల కృష్ణ పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు పెన్షన్ ఏఐటీయూసీ పోరాటాల ఫలితమే

ఇల్లెందు అర్బన్, ఏప్రిల్ 27,ప్రభాతవార్త:

ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు పెన్షన్ వస్తుందని ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కే. సారయ్య అన్నారు. ఆదివారం విఠల్ రావు భవన్ నందు జరిగిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొమరయ్య నాయకత్వంలో సింగరేణిలో పనిచేస్తున్న 10000 మంది కాంట్రాక్ట్ కార్మికులను ఏఐటియుసి పోరాటాల ఫలితంగానే సింగరేణి ఉద్యోగుల గుర్తించారన్నారు. ఏఐటీయూసీ గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించామని, కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి వైద్యశాలలో చికిత్స అందే విధంగా జీవోను సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి ఇప్పించామన్నారు. సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు కూడా సింగరేణి క్యాంటీన్ లో అల్పాహారం అందే విధంగా సింగరేణి యాజమాన్యంతో గుర్తింపు సంఘం మాట్లాడుతుందన్నారు. కొంతమంది కాంట్రాక్టర్లు పూర్తిస్థాయిలో కాంట్రాక్టు కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ నిధులను జమ చేయలేదని ఆ విషయాన్ని సింగరేణి జిఎం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. కోల్ ఇండియాలో పనిచేస్తున్న కార్మికులకు మాత్రమే సమాన పనికి సమాన వేతనం అందిస్తున్నారని, సింగరేణిలో అందించడం లేదని ఈ విషయంపై ఏఐటీయూసీ నిత్యం పోరాటం చేస్తూనే ఉందనన్నారు. పోరాటాల ఫలితంగానే కార్మికుల హక్కులను సాధించగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ నజీర్ అహ్మద్, ఏఐటియుసి ఉపాధ్యక్షులు రాజారాం, ఏఐటీయూసీ నాయకులు అజ్మీర కిషోర్, ఉప్పలయ్య, విజయ్ కుమార్, స్వరూప, సోమమ్మ, హసీనా తదితరులు పాల్గొన్నారు.




# బుడియా బాపు జాతర మహోత్సవం ను విజయవంతం చేయండి

## - ఆంగోత్ రమేష్ సాధు, నందు సాధు

కామేపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :



కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో బుడియా బాపు జాతర మహోత్సవం ను మే 5న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆంగోత్ రమేష్ సాధు, లకావత్ నందు సాధు ఆదివారం తెలిపారు. జాతర మహోత్సవ కార్యక్రమం లో భాగంగా ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ జాతర మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ మేరకు ముమ్మరంగా ప్రచారం కూడా నిర్వహించనున్నట్లు రమేష్ సాధు, నందు సాధు లు తెలిపారు.

## శాంతి గణపతి ఆధ్వర్యంలో ర్యాలీ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలంలోని శాంతినగర్ కాలనీలోని కాలనీవాసులు కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ ఆదివారం ర్యాలీ నిర్వహించారు. శాంతినగర్ కాలనీలోని శాంతి గణపతి ఆలయం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు అక్కడ నుంచి మళ్లీ ఆలయం వరకు ర్యాలీని కొనసాగించారు. శత్రు దేశాలకు సద్బుద్ధి కలగాలని, హిందూ ధర్మం వర్ధిల్లాలని, ఉగ్రవాదము సమూలంగా నివారించాలని నినాదాలు చేశారు.

## గిరిదర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరుకావాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## భూభారతి పై రెవెన్యూ సదస్సు

బూర్గంపహాడ్, ఏప్రిల్ 28, ప్రభాత వార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన నూతన భూభారతి చట్టంపై రేపు మండల కేంద్రంలోని రైతు వేదిక నందు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తాసిల్దార్ ముజాహిద్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం కోసం, వారి భూ హక్కుల భద్రత భరోసా కోసం, ఇటీవలే మన రాష్ట్ర ప్రభుత్వంచే ప్రతిష్టాత్మకంగా రూపొందించబడి, అమలులోకి వచ్చిన నూతన ఆర్ ఓ ఆర్ చట్టం భూభారతి చట్టం:2025 విధి విధానాలపై భూభారతి పోర్టల్ తీరుతెన్నులపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో పినపాక నియోజక వర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించునున్నట్లు ఆయన పేర్కొన్నారు .ఈ కార్యక్రమానికి బూర్గంపహాడ్ మండల రైతులు, రైతు సంఘాలు,ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు, వివిధ సామాజిక, సాంస్క ృతిక, రాజకీయ సంఘ బాధ్యులు, పుర ప్రముఖులు, మహిళా సమాఖ్య, ప్రజలు, హాజరవ్వాలని కోరారు.

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన టిడిపి నాయకులు

అశ్వరావుపేట రూరల్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త :



మండలంలోని పాల గుంపులు ఇటీవల అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. కాగా ఆదివారం అశ్వరావుపేట తెలుగుదేశం పార్టీ నాయకులు వారిని పరామర్శించి వారికి బియ్యం నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కట్రం స్వామి దొర, మండల పార్టీ అధ్యక్షులు నార్లపాటి శ్రీనివాసరావు, మండల నాయకులు ఉప్పల బ్రహ్మేంద్ర రావు, గ్రామ శాఖ అధ్యక్షులు గొంది ప్రసాద్, గ్రామ నాయకురాలు మేరే నిర్మల మడకం వెంకటేశ్వరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూభారతి పై నేడు అవగాహన సదస్సు

అశ్వరావుపేట రూరల్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త :



నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతిపై అవగాహన సదస్సు జరుగుతుందని స్థానిక తలసిల్దార్ కృష్ణ ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. అశ్వరావుపేట శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్ లో జరుగు ఈ అవగాహన సదస్సుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేస్ వి పాటిల్, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొంటారని కావున ఈ కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బిఆర్ఎస్ సభకు తరలిన మండల శ్రేణులు



బూర్గంపహాడ్ /సారపాక ఏప్రిల్ 25, ప్రభాతవార్త:

బిఆర్ఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలకు బూర్గం పహాడ్ మండల బిఆర్ ఎస్ శ్రేణులు ఆదివారం భారీగా తరలి వెళ్లారు. మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత రామ కొండ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో సుమారు 250 మంది నాయకులు కార్యకర్తలు వివిధ వాహనాలలో తరలి వెళ్లారు. పిఎసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని, నాయకులు దారం కృష్ణారెడ్డి, సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనగంచి శ్రీను, తుపాకుల రవి, బి ఆర్ టి యు యూనియన్ ప్రెసిడెంట్ స్థానికమ్మ శంకర్ రెడ్డి, మాజీ సర్పంచులు కురుసం వెంకటరమణ, తుపాకుల రామలక్ష్మి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యాలమ్మ, తెలంగాణ ఉద్యమ నాయకులు పోడియం నరేందర్, బొల్లు సాంబశివరావు, మాజీ ఎంపీటీసీ సర్వేశ్వరరావు, తోకల సతీష్, మేడ్గం శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ పెద్దిరెడ్డి, ఆంజనేయులు చైతన్య రెడ్డి , కురుసం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.




## నేడు భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమం

దమ్మపేట రూరల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నేడు దమ్మపేట మండలం మల్లారం గ్రామంలోని రైతు వేదికలో ఉదయం 10 గంటలకు అవగాహన కార్యక్రమాన్ని కలదని దమ్మపేట తాహ సిల్దార్ ప్రకటన తెలిపారు. అవగాహన కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ హాజరవుతున్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని రైతులు పెద్ద సంఖ్యలో హాజరై భూ భారతి 2025 పై అవగాహన పొందగలరని అలాగే మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

## మంత్రి కోమటిరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే జారే



దమ్మపేట ఏప్రిల్ 27 తర్వాతవార్త

అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆదివారం హైదరాబాదులో పర్యటించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని వారి ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలసి అశ్వారావుపేట నియోజకవర్గంలో నెలకొన్న ప్రధాన సమస్యలు వివరించి అభివృద్ధి కొరకు నిధులు కేటాయించ వలసిందిగా వినతి పత్రం అందజేశారు.

## వరంగల్ సభకు తరలిన టిఆర్ఎస్ శ్రేణులు

దమ్మపేట ఏప్రిల్ 27 ప్రభాతవార్త



వరంగల్లో జరుగు టిఆర్ఎస్ బహిరంగ సభకు దమ్మపేట మండలం నుండి భారీగా టిఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ మేరకు ఆదివారం అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మచ్చ నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. రెండు బస్సులలో దమ్మపేట నుండి టిఆర్ఎస్ నాయకులు వరంగల్ సభకు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో దారా యుగంధర్, మండల వనాయకులు పలువురు పాల్గొన్నారు.

# అడవి మద్దులపల్లిలో వైభవంగా సమ్మక్క సారక్క జాతర మహోత్సవం

- పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్న ఆదివాసి గిరిజనులు
- సాంప్రదాయబద్ధంగా బోనాల ఊరేగింపు

**కామేపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**





కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామంలో సమ్మక్క సారక్క జాతర మహోత్సవం ను వైభవంగా నిర్వహించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా జాతర మహోత్సవం నిర్వహించారు. గద్దెల వద్ద ఘణాచారులు, శివ శక్తులు, గ్రామ కులపెద్దల సమక్షంలో మేళతాళాలతో సారక్క దేవతను గుట్ట మీద నుండి తీసుకురావడం, సమ్మక్క దేవతను చిలకల గుట్ట మీద నుండి తీసుకురావడం, గ్రామం లోని ప్రజలు సమ్మక్క, సారక్క దేవతలకు పిల్ల పాపలతో కుటుంబసమేతంగా "బోనాలు"ఎత్తి సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా "శ్రీ చైతన్య"యూత్ గిరిజన యువకులు సైతం వినూత్న కార్యక్రమాలు డ్యాన్స్ బృందాలుగా ఏర్పడి పండగ వాతావరణాన్ని తలపించే విధంగా ప్రదర్శనలు ఇచ్చారు. కనుల విందుగా కోళ్ళు, మేకలు బలి ఇచ్చి ఆ సమ్మక్క, సారక్క దేవతలను మొక్కి భక్తులు తమ మొక్కులను చెల్లించుకున్నారు.

# పూర్వ విద్యార్థులు గ్రామం, పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి

- 25 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు...
- చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు....
- వైభవంగా ఆత్మీయ సమ్మేళనం

**కామేపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:**



పూర్వ విద్యార్థులు తమ గ్రామం, పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని వారికి విద్య ను బోధించిన గురువులు కోరారు. కామేపల్లి మండలం జాస్తిపల్లి ముచ్చర్ల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుకున్న వారందరూ 25 ఏళ్ల తర్వాత కలుసుకున్నా రు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సం ఘటన మండలంలోని ముచ్చ ర్లలో ఆదివారం జరిగింది. ఈ హైస్కూల్లో 2001నుండి 2006 వరకు చదువుకున్న సుమారు వందమంది పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ముచ్చర్ల లక్ష్మీ ఫంక్షన్ హాల్లో జరిగింది. అప్పటి హెచ్ఎం రాంబాబు, టీచర్లు రాజశేఖర్, శ్రీనివాస్, రాధా, ప్రకాష్, ప్రసాద్ లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మెమొంటో లను అందజేశారు. ఈ సంద ర్భంగా గురువులు మాట్లాడు తూ ఇన్నాళ్ల తర్వాత అందరి ని కలుసుకోవడం తమకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. చదువుకోవడం ద్వారా వివిధ వృత్తుల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గ్రామం, పాఠశాల అభి వృద్ధికి ఎంతో కొంత పాటుపడా లని సూచించారు. ప్రభుత్వ హైస్కూల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థుల కు చదువుల్లో సాయపడే విధంగా పూర్వ విద్యార్థులు కృషి చేస్తే బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చల్లా తిరుమలరావు, గుండ్ల సతీష్, అంబటి నాగరాజు, వరికొల్లు పుష్ప, హరి, ఎన్. నాగరాజు, సురబోయిన హరీష్ తదితరు లు పాల్గొన్నారు.

# బస్సుల్లో తరలి వెళ్లిన కార్యకర్తలు

- గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ పట్ల తగ్గని ఆదరణ
- హచ్చు మోహన్

**కారేపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**

నేటి ప్రభుత్వ పాలన అధ్వానంగా మారిందని బి ఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజాదరణ పొందడంతో గ్రామాల్లో బి ఆర్ఎస్ పట్ల ఏమాత్రం ఆదరణ తగ్గలేదని జరపల అచ్చు బానోత్ మోహన్ అన్నారు. సింగరేణి మండలం సూర్య తండా, రావోజి తండా గ్రామాల్లో కార్యకర్తలు భారీ సంఖ్యలో వరంగల్ సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల్లో పార్టీ జెండాను ఎగర వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతే రాజు కావాలంటే బి ఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యపడుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేసిన కెసిఆర్ రైతుల మదిలో చిరస్థాయిగా ఉన్నారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులోపూర్తిగా. విఫలమైందన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం 15 నెలల పాలనలో రాష్ట్రం అధోగతి పాలు అయిందన్నారు. రాబోయేది టిఆర్ఎస్ ప్రభుత్వం అని ప్రజలు ఏమాత్రం అధైర్య పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్యా సురేష్, హర్జా నాయక్, రాందాస్ హోన్యా దేవ్ వీరు నాయక్గ్రామ శాఖ అధ్యక్షుడు బుచ్చయ్య గోపా కిషన్ దాస్య చందర్ నాయక్ కిషన్ శ్రీను. తదితరులు పాల్గొన్నారు.



# మత్స్యసహకార సంఘం అభివృద్ధికి భద్రు కృషి

- దుబ్బతండాలో లావుడ్యా భద్రు సంస్మరణ సభ

**కారేపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**



సింగరేణి మండలం దుబ్బతండా మత్స్యసహకార సంఘం 2011 నుండి అమరజీవి లావుద్య భద్రు కృషితో అభివృద్ధి పథంలో నడుస్తుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే. నరేంద్ర అన్నారు. ఆదివారం దుబ్బతండాలో జరిగిన భద్రు సంస్మరణ సభ మత్స్యసొసైటీ అధ్యక్షులు గుగులోత్ వీరు అధ్యక్షతన జరిగింది. ముందుగా భద్రు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ ఈనెల 24వ తేదిన భద్రు మృతి చెందటం కుటుంబానికే కాక అందరిని కలచి వేసిందన్నారు. అందరు కలివిడిగా ఉంటూ ఎవరుకు కష్టమొచ్చినా తానున్నాంటు ముందే భద్రు మనలను శాశ్వతంగా విడిచి పోవటం బాధకరమన్నారు. ఆయన కుటుంబానికి ప్రతి ఒక్కరు అండగా ఉందామన్నారు. ఈకార్ర్యకమంలో మత్స్యసహకార సంఘం ఉపాధ్యక్షులు బానోత్ బావుసింగ్, ప్రధాన కార్యదర్శి బానోత్ హనుమా, సభ్యులు బానోతు లక్ష్మన్, బాలాజీ, పాల్తియా లాలు, బానోత్ రమేష్, భానోత్ శ్రీరాములు, బావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# క్రీడల్లో రాణించిన తల్లాడ విద్యార్థి దగ్గుల కార్తీకరెడ్డి

**తల్లాడ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**



ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఆగ్రాలో ఈ నెల 28వ తేదీ నుండి మే 1వ తేదీ వరకు నిర్వహించనున్న లాక్రోస్ 3వ జూనియర్, సీనియర్ నేషనల్ టోర్నీలో పాల్గొనే తెలంగాణ జూనియర్, సీనియర్ జట్లకు వివిధ జిల్లాల క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నుండి తల్లాడ పట్టణానికి చెందిన దగ్గుల రామకృష్ణారెడ్డి, విజయలక్ష్మి దంపతుల కుమార్తె దగ్గుల కార్తీకరెడ్డి ఎంపికైంది. హైదరబాద్‌లో విద్యనభ్యసిస్తున్న కార్తీక రెడ్డి చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తూ జాతీయపోటీలకు ఎంపికైంది. ఖమ్మం జిల్లా నుండి కార్తీకరెడ్డి ఒక్కరే ఎంపిక కావడం తల్లాడ పట్టణానికి ఎంతో గర్వకారణం అని మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో దగ్గుల శ్రీనివాసరెడ్డి, దగ్గుల నాగిరెడ్డి, దగ్గుల నరసింహారెడ్డి, దూపాటి భద్రరాజు, చల్లా నాగులు, గరిడేపల్లి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.



# తల్లాడ మండలం నుండి కదిలిన బీఆర్ఎస్ శ్రేణులు



**తల్లాడ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

బీఆర్ఎస్ 25 వసంతాల నేపథ్యంలో వరంగల్ జిల్లా, ఎలకతుర్తి క్రాస్ రోడ్‌లో జరుగుతున్న బహిరంగ సభకు మండలం ఉండి 10 బస్సుల్లో కార్యకర్తలు, నాయకులు తరలివెళ్ళారు. నాయకులు కూడా కార్యకర్తలతో కలిసి ఆర్టిసి బస్సుల్లో తరలివెళ్ళారు. రింగ్ రోడ్ వద్ద జరిగిన కార్యక్రమంలో బస్సులను మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించగా, అన్నారుగూడెంలో మాజీ ఎంపిపి దొడ్డా శ్రీను ఆధ్వర్యంలో తరలివెళ్ళగా, మార్గమధ్యలో ఓ మామిడివనంలో అన్నారుగూడెం కార్యకర్తలు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మువ్వా మురళీధరరావు, షేక్ ఈసుబ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ముస్లింలకు వరం వక్ఫ్ చట్ట సవరణ బిల్లు...

## - ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ముస్లింలు...

సత్తుపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త :





జనజాగరణ అభియాన్ పేదల హక్కుల పేదలకు దక్కుతాయి కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆమోదించిన ముస్లింల చట్ట సవరణ బిల్లు పై నియోజకవర్గస్థాయి సదస్సును సత్తుపల్లి బిజెపి పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస అధ్యక్షతన ఆదివారం జరిగింది. ముందుగా భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి ముస్లింలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరావు పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా కన్వీనర్ ఈ వీ రమేష్ లు మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టం అనేది పేద ముస్లింలకు న్యాయం చేయటం కోసం మాత్రమే సూచించబడిందని అన్నారు. ఇంతకుముందు పాకిస్తాన్ భారతదేశం విడిపోయేటప్పుడు భారత లో ఉన్న ముస్లిం వాళ్ళు పాకిస్థాన్ వెళుతూ ఇక్కడ తమ ఆస్తులను వదులుకొని వెళ్ళారు అని అవి ఇక్కడ ఉన్న ముస్లింలందరూ కి ఆ ఆస్తులు ముస్లింలకు ఇచ్చే విధంగా చట్టం తయారు చేయబడింది అందులో భాగంగా నెహ్రూ ఆ ఒక్క చట్టంలో ఈ భూముల్ని అమ్మకుండా కొంతమంది బడాబాబులు లబ్ధి చేకూరే విధంగా చట్టాల తయారు చేశారు కానీ ఈ చట్టాల్లో పేద ముస్లింలకు ఒక్కరు కూడా ఈ భూమి మీద లాభం చేకూరలేదు అని అన్నారు.ఇప్పుడు అలా కాకుండా ఆ వక్ఫ్ పై వచ్చే ఆదాయం మొత్తం పేద ముస్లింలకు చేరే విధంగా సవరణ చేయడం జరిగిందని వివరించారు. ఈ వర్క్ లో ఉన్న పెద్ద ముస్లిం పెద్దలు ఎక్కడైనా హిందువుల ఆస్తులు మొత్తం వక్ఫ్ వి అంటే ఆ ఆస్తులు మొత్తం వక్ఫ్ బోర్డు క్రిందకు వెళ్ళిపోతాయి అని అలా వెళ్లడానికి వీల్లేదని ఈ చట్టంలో సవరణ చేసి, ఇకనుండి వోక్స్ పై వచ్చే ఆదాయంతో పేద ముస్లిం కోసం విద్యాలయాలు నిర్మించటం, హాస్పిటల్ నిర్మాణం చేపట్టటం లాంటివి వాటి కోసం ఉపయోగిస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి కో కన్వీనర్ జిల్లా అధికార ప్రతినిధి వీరవెల్లి రాజేష్ గుప్తా అడ్వకేట్ కొండపల్లి విజయ్ కుమార్ రామప్ప మాట్లాడుతూ, ఈ చట్ట సవరణ వల్ల భారతదేశంలో ఉన్న ఎంతో మంది పేద ముస్లింస్కి లాభం చేకూరుతుందని, ముస్లిం మహిళలు మరియు చట్టపరమైన వారసుల హక్కులు స్వయం సహాయక బృందాలు ( ఎస్ హెచ్ జి ఎస్ ) మరియు ఆర్థిక స్వాతంత్ర్య కార్యక్రమాలను ప్రోత్సహించడం ద్వారా, ముఖ్యంగా వితంతువులు మరియు విడాకులు తీసుకున్న మహిళల ఆర్థిక మరియు సామాజిక స్థితిని మెరుగుపరచడానికి కూడా ఈ బిల్లు ప్రయత్నిస్తుందిని వారన్నారు . వితంతువులకు పెన్షన్ పథకాలు పేదల అభ్యున్నతి మతపరమైన, ధార్మిక మరియు సామాజిక సంక్షేమ అవసరాలను తీర్చడంలో వక్ఫ్ కీలక పాత్ర పోషిస్తుంది నీ అన్నారు. పేదలకు వక్ఫ్ యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:పారదర్శకత మరియు జవాబుదారీతనం కోసం డిజిటలైజేషన్ కేంద్రీకృత డిజిటల్ పోర్టల్ వక్ఫ్ ఆస్తులను ట్రాక్ చేస్తుంది, మెరుగైన గుర్తింపు, పర్యవేక్షణ మరియు నిర్వహణను నిర్ధారిస్తుంది . ఆడిటింగ్ మరియు అకౌంటింగ్ చర్యలు ఆర్థిక దుర్వినియోగాన్ని నివారిస్తాయి మరియు నిధులు సంక్షేమ ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించబడుతున్నాయని నిర్ధారిస్తాయి అని వారన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధి ఆరోగ్య సంరక్షణ, విద్య, గృహనిర్మాణం మరియు జీవనోపాధికి నిధులు కేటాయించబడతాయి , వక్ఫ్ (సవరణ) బిల్లు 2025 పాలనను మెరుగుపరచడం ఆస్తి నిర్వహణలో పారదర్శకతను పెంచడం . వక్ఫ్ బోర్డులు మరియు స్థానిక అధికారుల మధ్య సమన్వయాన్ని క్రమబద్ధీకరించడం . వాటాదారుల హక్కులను కాపాడటం.ముస్లిం వర్గాలలోని వెనుకబడిన తరగతులు మరియు ఇతర వర్గాల సాధికారత : మెరుగైన వక్ఫ్ పాలన మరియు నిర్ణయం తీసుకోవడం కోసం వివిధ ముస్లిం వర్గాల ప్రాతినిధ్యంతో వక్ఫ్ బోర్డును మరింత కలుపుకొని పోవడం ఈ బిల్లు లక్ష్యం రాష్ట్ర/కేంద్ర పాలిత వక్ఫ్ బోర్డులలో క్రియాత్మకమైన ఔకాఫ్ ఉంటే, బోహ్రా మరియు అఘాఖానీ వర్గాల నుండి ఒక్కొక్క సభ్యుడిని చేర్చాలని బిల్లు నిర్దేశిస్తుంది . అలాగే, బోర్డులో షియా మరియు సున్నీ సభ్యులతో పాటు వెనుకబడిన తరగతులకు చెందిన ముస్లింల ప్రాతినిధ్యం ఉంటుంది. మునిసిపాలిటీలు లేదా పంచాయతీల నుండి ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది ఎన్నికైన సభ్యుల జవాబుదారీ వ్యవస్థను ఏర్పాటు చేస్తుంది . వక్ఫ్ ఆస్తులు మతపరమైన మరియు దాతృత్వ ప్రయోజనాలకు ఉపయోగపడుతుండగా , వాటి నిర్వహణలో నిర్మాణాత్మక పాలన అవసరమయ్యే చట్టపరమైన, ఆర్థిక మరియు పరిపాలనా బాధ్యతలు ఉంటాయి వారన్నారు ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, వేంసూర్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పెనుబల్లి మండల అధ్యక్షులు బొర్రా నరసింహర రావు,కల్లూరు మండలం అధ్యక్షులు గుమ్మ రామకృష్ణ, తల్లాడ మండల అధ్యక్షులు నాగులు, కన్వీనర్లు కోకన్వీనర్లు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, అధికార ప్రతినిధి పండుగల మధు,జిల్లా కౌన్సిల్ సభ్యులు పర్శ రాంబాబు, ఆచంట నాగస్వామీ, మట్టా ప్రసాద్, కృష్ణయ్య, శాలి శివ, మంద శివ, మెరుగు శేషగిరిరావు, సాయి చందు, రాము, భాస్కర్ రావు, సుభాని, లక్ష్మీ నారాయణ, పమ్మి నరసింహారావు, గుండపనేని అనిల్, వినయ్, రాయల రమేష్, తెనాలి అశోక్,ఉబ్బల కృష్ణ, రెడ్డి, సిహెచ్ వసంత రావు,మూర్తి,మహిళ మూర్తులు, మండల నాయకులు, పాల్గొన్నారు.

# స్వయం ఉపాధే లక్ష్యంగా సిడిఏ

## - పలు రాష్ట్రాల్లో సీడీఏ సేవలు అభినందనీయం

## - కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఆర్డిఓ రాజేందర్ గౌడ్

కల్లూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:




ఇంటికి దీపం ఇల్లాలంటారు. ఏ ఇంట్లో అయితే మహిళలు ఆర్థికంగా వెలుగుతుంటారో ఆ కుటుంబాలు అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుంటాయనే సంగతి జగమెరిగిన సత్యం. ఆ సత్యాన్ని నెరవేర్చాలనే లక్ష్యంతో మహిళల ఆర్థిక అభివృద్ధికి సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ పనిచేయడం గర్వించదగ్గ విషయమని శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని చంద్రుపట్ల రోడ్డు నందు సిడిఏ ద్వారా మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఆర్డిఓ రాజేందర్ గౌడ్ అన్నారు. ఆరు నెలల పాటు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధితో మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం హర్షణీయమన్నారు. సిడిఏ నిర్వాహకులు రెవరెండ్ పి. ఎనోష్ కుమార్ ఏర్పాటు చేసిన మహిళలకు ఉచిత కుట్టుమిషన్ ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు నాలుగు బ్యాచ్ లకు శిక్షణ పూర్తిచేసుకొని ఐదవ బ్యాచ్ కి శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉండడం సంతోషకరమన్నారు. తెలంగాణలోనే కాకుండా ఆంధ్ర ప్రదేశ్, ఒరిస్సా, బీహార్ వంటి రాష్ట్రాల్లో సేవలు అందించటం గొప్ప విషయమన్నారు. భవిష్యత్తు లో సిడిఏ సేవలు సామాన్యులకు అందుబాటులో ఉండేలా పనిచేయాలని కోరుతున్నట్లు తెలిపారు. సిడిఏ సంస్థ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్న పి ఏనోష్ కుమార్ ని అభినందించారు. తదుపరి శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ తో పాటు కుట్టు మిషన్ అందజేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సిడిఎ నిర్వాహకులు రెవరెండ్ పి ఏనోశ్ కుమార్ మాట్లాడుతూ ఒక్కొక్క బ్యాచ్ కి శిక్షణ పూర్తయ్యేసరికి మూడు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు. బ్యాచ్ కి ఇరవై మంది మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహిళల అభ్యున్నతతో పాటు ప్రజల స్థానిక అవసరాల మేరకు గ్రామాలలో మంచినీటి కోసం చేతి బోర్లు వేయించడం జరిగిందని ఇప్పటికే 40 బోర్లు వేయించామని తెలిపారు. నిరుపేద పిల్లలకు, అనివార్య కారణాలతో గాని, అనారోగ్య పరిస్థితుల వల్ల గాని తండ్రి లేదా తల్లిని కోల్పోయిన పిల్లలకు ఎడ్యుకేషన్ ఫీడింగ్ ఇస్తూ ఉన్నత విద్యకు సిడిఏ సహకరిస్తుందని తెలిపారు. సామాన్యుల జీవన శైలికి తగ్గట్టుగా పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.చంద్రలీల, కాటేపల్లి రజనీకాంత్, కాటేపల్లి కిరణ్,ఏఐసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాశి బాలరాజు, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు డేవిడ్ రాజు,తేళ్ళ ఎబినేజర్, సమర్పణ పాల్, తదితరులు పాల్గొన్నారు.




# భూ భారతి చట్టంపై అవగాహన

కల్లూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల కొత్త చట్టాన్ని ప్రవేశ పెట్టిన తెలంగాణ భూభారతి (భూముల హక్కుల నమోదు) చట్టం 2025 అవగాహన శిబిరాలు తెలియజేయుట గురించి, ఈ చట్టంపై ప్రజల్లో, రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో కల్లూరు మండల ప్రధాన కేంద్రంలో డీఎస్పీ ఫంక్షన్ హాల్, చంద్రుపట్ల రోడ్, కల్లూరులో ఈ నెల 29 ఉదయం 9.00 గం. ల నుండి మధ్యాహ్నం 12.00 గం. ల వరకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కల్లూరు తహశీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, రైతు సంఘాలు, పత్రికా, ఎలెక్ట్రానిక్ మిత్రులు హాజరు కావాలని కోరారు.

# నేడు సత్తుపల్లిలో భూభారతి పై అవగాహన సదస్సు...

## - హాజరుకానున్న ఎమ్మెల్యే ఎంపీ..

సత్తుపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల ప్రయోజనం కోసం రాష్ట్రంలో ప్రయోగాత్మంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు సోమవారం సమావేశం ఏర్పాటు చేయటం జరిగిందని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆదివారం పత్రికలకు తెలిపింది. మండల స్థాయిలో ఏర్పాటుచేసిన ఈ భూభారతి చట్టం పై అవగాహన కల్పించేందుకు పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ సమీపంలో మెట్ట ఆంజనేయస్వామి ఆలయం వద్ద రాణి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశం ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతుందని క్యాంపు కార్యాలయం తెలిపింది. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి ఖమ్మం కలెక్టర్ ముజుముల్ ఖాన్ కల్లూరు ఆర్డిఓ ఎల్ రాజేంద్ర గౌడ్ అధికారులు అనాధికారులు హాజరయ్యే ఈ కార్యక్రమానికి రైతులు పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేసి అనుమానాలు నివృత్తి చేసుకోవాలని కోరుతున్నారు. అలాగే ఇదే రోజు ఏంసూరు మండలంలోని కందుకూరు గ్రామంలోని సింధు ఫంక్షన్ హాల్ నందు మధ్యాహ్నం రెండు గంటలకు భూభారత్ చట్టంపై అవగాహన ఏర్పాటు చేయటం జరుగుతుందని క్యాంపు కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమానికి ఆ మండలంలోని రైతులు హాజరై సభను విజయవంతం చేయాలని క్యాంపు కార్యాలయం కోరింది.

# వరంగల్ తరలి వెళ్లినబిఆర్ఎస్ శ్రేణులు

సత్తుపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త :




తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్ ) పార్టీ రాష్ట్రంలో ఏర్పాటు చేసి పాతిక సంవత్సరాలు అవుతున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో ఏర్పాటు చేసిన పార్టీ స్వర్ణోత్సవ బహిరంగ సభకు సత్తుపల్లి నుంచి బి ఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. సత్తుపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపు మేరకు సత్తుపల్లి నుంచి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపుడి మహేష్, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు మాజీ ఎంపీపీ దొడ్డ హైమావతి శంకరరావు, మండల యువత అధ్యక్షులు వల్లభనేని పవన్ మాజీ కౌన్సిలర్స్ షేక్ చాంద్ బాషా, అనిల్ వీరపనేని రాధిక బాబి పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే రఫీ మల్లూరి అంకమ్మరాజు, తదితరుల ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సుల్లో బహిరంగ ప్రదేశానికి తరలి వెళ్లారు.

# తెలంగాణ అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం

**-మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడి**

**-పెద్ద సంఖ్యలో వరంగల్ సభకు బయలుదేరిన బస్సులు**

నేలకొండపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌ను తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసే విధంగా బిఆర్ఎస్ శ్రేణులు కృషి చేయాలని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో జరుగనున్న బిఆర్ఎస్ రజతోత్సవసభను విజయవంతం చేసేందుకు గాను ఆదివారం నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాల నుంచి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బయలుదేరుతున్న బస్సులకు ఆయన జండా ఊపి ప్రారంభించారు. అంతకు ముందు నేలకొండపల్లి లోని బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నందు పార్టీ జండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు శీలం వెంకటలక్ష్మీ, గొలుసు రవి, ఎండి వాజిద్, దేవరశెట్టి వెంకటేశ్వర్లు (డివిఎల్), బట్టపోతుల ప్రకాశం, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, గద్దం లక్ష్మయ్య, సాయిని సత్యనారాయణ, దేవరశెట్టి లక్ష్మణరావు, కాటూరి ప్రసాదు, లింగం యలమంద, రేపాల సూరయ్య, బాజా నాగేశ్వరరావు, ఖమ్మం కాంతారావు, మాదాసు ఆదాం, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో భూసమస్యలు శాశ్వితంగా పరిష్కారం

**-తహసీల్దార్‌లు వెంకటేశ్వర్లు, తఫజ్జుల్ హుస్సేన్ వెల్లడి**

నేలకొండపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:





భూ భారతి చట్టంతో భూసమస్యలు శాశ్వితంగా పరిష్కారమతాయని, గ్రామాలలో జరిగే రెవెన్యూ సదస్సులలో ప్రజలు ధరఖాస్తులు చేసుకోవాలని నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్ వెల్లడించారు. ఆదివారం రామచంద్రాపురం, రాజేశ్వరపురం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరిగాయి. ఈ సదస్సులలో భూసమస్యలకు సంభందించి రైతుల నుంచి అధికారులు ధరఖాస్తులు స్వీకరించారు. రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రతా భావాన్ని తావునీయకుండా జబాబుదారీతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం అమలు లోకి తెచ్చిందని వారు చెప్పారు. రైతుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా భూ భారతి చట్టం ఉందని వారు చెప్పారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో పేరు లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన ఏడాదిలోగా ధరఖాస్తు చేసుకోవాలని వారు చెప్పారు. ఈ సందర్భంగా రామచంద్రాపురం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో భూసమస్యలకు సంభందించి 24 మంది, రాజేశ్వరపురం గ్రామ రెవెన్యూ సదస్సులో 182మంది ధరఖాస్తులు చేసుకోగా వారికి అధికారులు రసీదులు అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఆరైలు అల్లం రవికుమార్ , ఆలస్యం మధుసూదనరావు, అధికారులు, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్ర దాడికి నిరసనగా జాస్తిపల్లిలో కొవ్వొత్తులతో ప్రదర్శన

కామేపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్ర దాడి ని నిరసిస్తూ కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం కామేపల్లి మండల అధ్యక్షులు రాయల వీరన్న ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. రాయల వీరన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండించారు. పాకిస్తాన్ తీవ్రవాదులు జరిపిన దాడిలో మృతి చెందిన 28 మంది భారతీయ యాత్రికులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దేవేండ్ల వెంకన్న, దేవేండ్ల కొండ, గుంజి నర సింహారావు, దేవండ్ల కోటేశ్వరరావు, రాయల కోటేశ్వరావు, బత్తుల రాంబాబు, రాయల రమణయ్య, ఆమడాల ప్రసాద్, దేవేండ్ల వినయ్ పాల్గొని మృతి చెందిన పర్యాటకులకు నివాళులర్పించారు. ఉగ్రవాదుల దుశ్చర్యను తీవ్రంగా నివసించారు.






# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నేలకొండపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:



1982-1987 సంవత్సరంకు సంభందించి నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుకున్న ఆపాఠశాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం విజయవంతమైంది. సదరు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఖమ్మం నగరం లోని మొగిలి పాపిరెడ్డి కన్వెన్షన్ హాల్ నందు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఎన్నో ఏళ్ళ విరామం తర్వాత పాఠశాల మిత్రులు అందరూ ఒక చోట చేరి తమ స్నేహబంధాన్ని మరింత పెంచుకున్నారు. స్నేహితులు అందరూ పరస్పరం ఆత్మీయంగా పలుకరించుకుని చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వేల్పుల శ్రీనివాస్, వెక్కిరాల శ్రీనివాస్, ఎన్‌వి సత్యనారాయణ, ఎస్‌కే జావిద్, రావెళ్ళ అరవిందకుమార్, హిమబిందు, కందికొండ శ్రీనివాసరావు, నాగార్జున, రెహానా సుల్తానా, ఎస్.కే.రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తికి కదిలిన బీఆర్ఎస్ శ్రేణులు

కూసుమంచి, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త) :



వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించతలపెట్టిన బీఆర్ఎస్ వజ్రోత్సవ సభకు కూసుమంచి మండలంనుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. మండల అధ్యక్షుడు వేముల వీరయ్య నాయకత్వంలో మండలంలోని పలు గ్రామాలనుంచి బయలు దేరిన బస్సులు మండల కేంద్రానికి చేరుకుని భారీ ర్యాలీగా బయలు దేరి వెళ్లారు. కూసుమంచి ప్రధాన సెంటర్ నుంచి ఈ ర్యాలీ శివాలయం వరకు సాగింది. ఈ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ జిందాబాద్..జై తెలంగాణ...నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆసిఫ్ పాషా, హోటల్ నాగన్న, తదితర నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కూసుమంచి, ఏప్రిల్ 27 (ప్రభాతవార్త) :

విద్యుత్ సరఫరాలో సోమవారం అంతరాయం ఏర్పడనుందని పాలేరు ఏఈ తావుర్యా ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 33కేవీ లింక్ లైన్ మరమ్మతుల కారణంగా పెరికసింగారం సబ్ స్టేషన్, మంగలితండా సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ అంతరాయం వల్ల మంగలితండా, భగత్ వీడు, ఈశ్వరమాధారం, రాజుపేట, తాళ్లగడ్డ తండా, తుమ్మల తండా, మద్దివారిగూడెం, బికారితండా గ్రామాలలో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

# హమాలీల పొట్ట కొడుతున్న బినామీలు..?

**కష్టం ఒక్కరిది... సొమ్ము మరొకరిది ...**

**బతుకు తెరువు ఒకరిది అమ్ముకోవడం మరొకరిది...**

**పందిలపల్లి గుడ్ షెడ్‌లో పేట్రేగిపోతున్న బినామీల జోరు...**

**10 గూడ్స్ వ్యాగన్ లో పెంచాలంటూ స్థానిక హమాలీలు విజ్ఞప్తి....**

**పట్టించుకోని సంబంధిత అధికారులు...**

చింతకాని ప్రభాతవార్త

ఎండకు ఎండి వానకు తడిసి ఉదయం నుంచి సాయంత్రం వరకు రెక్కలను ముక్కలుగా చేసుకొన్న గాని కనీసం ఇల్లు గడిచే పరిస్థితి లేదని ..ఖమ్మం స్వంతం హమాలీలు పనికి రాకుండా వేరే ప్రవేట్ కూలీలను బినామీలుగా పెట్టుకొని తమ పనుల్ని అమ్ముకొని యమ దర్జాగా ఎక్కువ కూలి పొందుతు మా స్థానికుల హమాలీల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్న ఘటన మండలంలోని పందిలపల్లి రైల్వే గుడ్ షెడ్డు లో చోటుచేసుకుంది ....స్థానిక అమాలీలు తెలిపిన వివరాల్లోకి వెళితే మండలంలోని పందిళ్ళపల్లి రైల్వే గుడ్ షెడ్డు లో నిత్యం వ్యగాన్స్ ద్వారా రైల్వే నిలయంలో ఎరువులు ఇతర ధాన్యం ముడి సరుకులు ఎగుమతి చేసుకోవటం జరుగుతుంది ఇది గతంలో ఖమ్మం లో ఈ గుడ్ షెడ్డు ఉండేది ఇది కొస్త నూతనంగా పందిలపల్లి కి గుడ్ షెడ్డు ను కేంద్రం ఏర్పాటు చేశారు దీంతో ఇప్పటివరకు



ఖమ్మంలో ఉన్నటువంటి కాస్త పందిలపల్లికి రావడంతో స్థానిక హమాలీలకు,స్థానికేతర్ల హామలిలకు మధ్య విభేదాలు భగ్గుమన్నాయి... దీంతో వివిధ రాజకీయ పార్టీలు ప్రధానంగా అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు పూర్తి స్థాయి లో జోక్యం చేసుకొని అట్టి పనిని స్థానికులకు స్థానికేతరులకు సరి సమానంగా పంచి ఆ విధంగా చేసుకోవాలని ఎటువంటి వివాదాలకు వెళ్లకూడదని సర్దుబాటు చేశారు కానీ అసలు కథ ఇప్పుడు మొదలైంది అన్నట్టు ఉంది... ఖమ్మం కు చెందిన హామాలీలు దర్జాగా తమ పనులను వేరే ఆయా పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకొని ఏమీ తెలియనట్టు బినామీలు పేర్లు పెట్టుకొని పని చేస్తున్నారని వారు తెలిపారు ఇదిలా ఉండగా స్థానికంగా ఉన్నటువంటి హమాలీలు సుమారు 220 మందికి పైగా ఉండటంతో వీళ్లకు 21 వ్యాగన్లు కేటాయించటం జరిగిందని 141 మంది ఉన్నా ఖమ్మం హమాలీ బినామీలకు అదే 21 గూడ్స్ వ్యగాన్లు కేటాయించడం ద్వారా తీవ్రంగా మేము నష్టపోతున్నమని స్థానిక హామలీలు మండి పడుతున్నారు పనిచేయకుండా ఇంట్లో ఉన్నటువంటి అమాలీలకు అదే గూడ్స్ వ్యగన్స్ ను కేటాయించడం నిత్యం కష్టపడే వారికి కూడా సమానంగా వేగన్స్ కేటాయించడం ద్వారా కూలి పడటం లేదని వారు ఆవేదన



వ్యక్తం చేశారు ఇదేమిటి మేము అడిగితే ఖయ్యానికి కాలు దువుతున్నారని వారు అన్నారు కనీసం ఉదయం నుంచి సాయంత్రం వరకు చేసిన గాని ఇల్లు గడిచే డబ్బులు కూడా రావడం లేదని కుటుంబ పోషణ భారంగా ఉందని స్థానిక హమాలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి స్థానిక హమాలీలకు అదనంగా 10 గూడ్స్ వ్యాగాన్స్ కేటాయించి మమ్మల్ని ఆదుకోవాలని వారు కోరుతున్నారు....

**ఇల్లు గడవడం లేదు ...**

**హమాలీల సంఘం అధ్యక్షులు, మిరియాల నరసింహారావు**

స్థానిక హమలీలు ఎక్కువగా ఉండటం ద్వారా వ్యాగన్లు తక్కువగా ఉండటంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు చేసిన గాని కనీసం ఇల్లు గడిచే కూలి డబ్బులు కూడా రావడం లేదని కుటుంబ పరిస్థితి దారుణంగా ఉందని హమాలీల సంఘం అధ్యక్షుడు మిరియాల నరసింహారావు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా స్థానిక హా మాలీలపై కనికరం చూపి అదనంగా పది వ్యాగన్లు పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ వ్యాగాన్లు పెంచడం వల్ల స్థానికులకు కూలి పడటం వల్ల కుటుంబ పోషణ భారం కాకుండా ఉంటుందని ఆయన కోరారు ...

# గంజాయిని భద్రాచలం చెక్‌పోస్టు దాటించడమే లక్ష్యం

**-బయటపడిన గంజాయి స్మగ్లర్ల ఎత్తుగడ**

**-అడ్డుకట్ట వేసిన ఎస్‌టీఎఫ్ బీటీం బృందం**

**-ఐటీసీకు తరలించే కర్రల లారీలో పట్టుబడ్డ 30 కేజీల గంజాయి**

**-లారీ తో పాటు.. ముగ్గురు వ్యక్తులు అరెస్ట్**

**-పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.15లక్షలు**

సారపాక, ప్రభాతవార్త :

రాను రాను గంజాయి అక్రమరవాణా దారుల ఆగడాలు శృతిమించిపోతున్నాయి. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు మూడు రాష్ట్రాలకు అనుసంధానంగా భద్రాచలం చెక్‌పోస్టు వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేశారు. పోలీసుల నిఘా నేత్రాన్ని తప్పించుకునేందుకు గంజాయి స్మగ్లర్లు తమ దైన శైలీలో ఎత్తుగడ వేస్తున్నారు. ఎలాగైనా సరే భద్రాచలం చెక్‌పోస్టు దాటించడమే లక్ష్యంగా పెట్టుకుని శతవిధాల సమాలోచన చేస్తున్నారు. చెక్‌పోస్టు దాటిస్తే చాలు ... ఆ తరువాత మమ్మల్ని ఆపడం



అసాధ్యం అనుకున్నారో ఏమో ...! భద్రాచలం బ్రిడ్జి దాటిన వెంటనే ఐటీసీకు వచ్చే లారీలను ఎంచుకున్నారు. అనుకున్నదే తడువుగా రంగంలోకి దిగి లారీ డ్రైవర్‌లను తమ సామధాన దండోపాయాలతో మచ్చిక చేసుకుని భద్రాచలం చెక్‌పోస్టును దాటిస్తున్నారు. స్మగ్లర్ల ఎత్తుగడలను పసిగట్టిన టాస్క్‌ఫోర్, ఎక్సైజ్ శాఖ అధికారులు ఆదివారం తమదైన శైలీలో అడ్డుకట్ట వేశారు.భద్రాచలం ఐటిసి కంపెనీ పార్కింగ్ యాడ్‌లో లారీలో నుంచి భారీ ఎత్తున గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాలలోకి వెళితే ...

ఐటిసి పేపర్ మిల్లు కోసం అవసరమైన ముడిసరుకు కర్రను తీసుకు వస్తున్న లారీ డ్రైవర్ శివ అనే వ్యక్తి ఒరిస్సా నుంచి గంజాయిని తీసుకొస్తున్న అర్జున్‌ను ఎక్కించుకొని భద్రాచలం తీసుకువచ్చాడు. ఈ సమాచారాన్ని పసిగట్టిన హైదరాబాద్ ఎస్టిఎఫ్ బిటీం ఎస్సై బాలరాజు, మిగతా సభ్యులు కలిసి ఐటిసి పార్కింగ్ యార్డులో నిలిచి ఉన్న లారీని తనిఖీలు చేయగా ... అందులో 30 కేజీల గంజాయి పట్టుబడింది. డ్రైవర్ శివతో పాటు గంజాయిని ఒరిస్సాకు చెందినటువంటి అర్జున్ గంజాయి వ్యాపారి కలిసి పలుమార్లు ఒరిస్సా నుంచి గంజాయిని తీసుకువచ్చి భద్రాచలంలో అమ్మకాలు చేపట్టినట్లు విచారణలో నిందితులు వెల్లడించారు.ఎప్పటి లాగానే ఈసారి కూడా తీసుకువచ్చినటువంటి గంజాయిని ఎస్టిఎఫ్ పోలీసులు పట్టుకోవడంతో గంజాయి అక్రమ రవాణా దారుల గుట్టురట్టు అయింది. పట్టుకున్న గంజాయి విలువ రూ. 15 లక్షలు, సీజ్ చేసినటువంటి లారీ విలువ రూ.20 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. డ్రైవర్ శివ, గంజాయిని తీసుకొచ్చిన అర్జున్, మరో వ్యక్తి ప్రహ్లాదును గంజాయిని, లారీని భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. గంజాయి పట్టుకున్నటువంటి ఎస్టిఎఫ్ బీటీం ను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.వి.కమలహాసన్ రెడ్డి, బీ.టీం ఇంచార్జ్ ప్రదీప్‌రావులు అభినందించారు.



## నేడు ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, ఏప్రిల్ 27 – ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం అమలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా భూభారతి అవగాహన సదస్సులు నిర్వహించుటలో జిల్లా యంత్రాంగం, అధికారులు నిమగ్నమై ఉన్నందున సోమవారం ప్రజావాణి రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలందరూ గమనించి దరఖాస్తులు ఇవ్వడానికి ఐ డి ఓ సి కార్యాలయానికి రావద్దని సూచించారు.

## నేడు జరిగే స్ట్రక్చర్డ్ మీటింగ్‌లో పది అంశాలపై చర్చించాలని జీఎంకు వినతి

రుద్రంపూర్, ఏప్రిల్ 27 – ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా లోని జి.ఎం ఆఫీస్‌లో సోమవారం జరగబోయే స్ట్రక్చర్ కమిటీ మీటింగ్ లో ఉద్యోగులకు కావలసిన (పది) ముఖ్యమైన అంశాలను కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెంరాజుకు మెమొరాండం ద్వారా తెలియజేయడం జరిగింది.

1) ఉద్యోగుల కుటుంబ సభ్యుల ఈ.పి.ఆర్,లో ఏమైన పొరపాట్లు ఉంటే సరిచేసుకునే అవకాశం కల్పించాల్సిందిగా కోరడమైనది,(పేర్లు, క్యాస్ట్ కు సంబంధించిన).

2) కొత్తగూడెం ఏరియాలో మెయిన్ మ్యాగజిన్ వద్ద వాటర్ సరఫరా సరిగ్గా లేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారు వాటర్ ఏర్పాటు చేయాలి.

3) సత్తుపల్లి నుండి కిష్టారం వరకు మరియు రుద్రంపూర్ ఐ.టి.ఐ, నుండి రాంపురం వరకు కలెక్టర్ గారితో గాని, నేషనల్ హైవే అధికారులతో గానీ మాట్లాడి సింగిల్ డివైడర్ ఏర్పాటు చేస్తూ, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయించాలి,(ఈ మధ్యకా లంలో చాలా యాక్సిడెంట్లు అయ్యి మృత్యువాత పడడం జరిగింది).

4) సికేర్ యాప్ వల్ల కార్మికులకు సంబంధించిన లావాదేవీలు విపరీతంగా జాప్యం అవుతు న్నాయి, యాప్ సరిచూసుకొని స్పీడ్ పెంచే విధంగా చూడాలి.

5) ఏరియా వర్క్ షాప్ కార్మికులకు లెదర్ షూ ఇప్పించగలరు, మైన్ క్లాత్ షూ వల్ల ఆయిల్ గ్రీస్ తాకి తొందరగా పాడవుతూ కాళ్లు మంటలు పుడుతున్నాయి.

6) కార్మికునికి క్వార్టర్ లేకున్నా హౌస్ రెంటు పేషిట్ లో చూపెడుతున్న గ్రాడ్యూటీకి, నో హౌస్ వెకేషన్ సర్టిఫికెట్ అడుగుతున్నారు.

7) జీ.కే, ఓ.సి.పి, నుండి జే.వి.ఆర్, ఓ.సి.పి, కి డిప్యూటీషన్ మీద పోయిన కార్మికులను వీ.కే,ఓ.సి.పి,కి వాపస్ పంపించగలరు.

8) రుద్రంపూర్ నందు రద్దీ పెరిగినందున రోడ్డు ఇరువైపులా మీటర్ చొప్పున వెడల్పు చేయించగలరు.

9) ఏరియా వర్క్ షాప్ నుండి సత్తుపల్లి కి బ్రేక్ డౌన్ మీద వెళ్లే కార్మికులకు పూల్ వెహికల్ ఏర్పాటు చేయించగలరు.

10) ఆర్.సి.హెచ్.పి.లో మ్యాన్ పవర్, టెక్నీషియన్స్ కొరత ఉన్నందున టెక్నీషియన్ లను ఫుల్ ఫీల్ చేయగలరు, ఖాళీగా ఉన్న ప్రమోషన్ లను అర్హతను బట్టి త్వరగా ఇచ్చే విధంగా చూడాలి. ఇట్టి విషయాలను సోమవారం జరగబోయే స్ట్రక్చర్ కమిటీ మీటింగ్ లో ఉద్యోగులకు సంబంధించిన పది అంశాలను ఐఎన్టియుసి యూనియన్ ద్వారా యాజమాన్యంతో మాట్లాడడం జరుగుతుంది.